Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4
సంచిక : 46

మంగళవారం
జూలై,25,2023

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## సెప్టెంబర్‌లో భారత్ జోడో యాత్ర 2

**న్యూఢిల్లీ:** 2024 లోక్‌సభ ఎన్నికలు ఇంక మిగిలుంది 8నెలలు మాత్రమే. అం దుకే...అన్ని పార్టీలు అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈసారి బీజేపీతో డైరెక్ట్ వార్ ప్రకటించిన కాంగ్రెస్‌ఈ విషయంలో కాస్త ముందంజలో ఉంది. రాహుల్ గాంధీ ఇప్పుడా పార్టీకి కాస్తో కూస్తో ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. పైగా...ఇటీవలే భారత్ జోడో యాత్రతో కాస్త చరిష్మా పెంచుకున్నారు.కర్ణాటక ఎన్నికల్లో గెలిచేందుకు ఇది ఎంతగానో ఉపయోగప డింది.

అప్పటి నుంచి రెండో విడత భారత్ జోడో యాత్రకు హైకమాండ్ ప్లాన్ చేస్తోందని కొందరు కాంగ్రె స్ నేతలు చెప్పారు.సెప్టెంబర్‌లో భారత్ జోడో యాత్ర సెకండ్ ఫేజ్ ఉంటుందని సమాచారం. భారత్ జోడో యాత్ర రెండో విడత ప్రారంభించేందుకు కర్ణాటక ఎన్నికల ఫలితాలు మంచి బూస్ట్ ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. భారత్ జోడో యాత్ర రెండో విడత ఉ ంటుందని ఇంతకు ముందే కాంగ్రెస్ సంకేతాలిచ్చింది.

### మణిపూర్ హింసాకాండపై..

# పార్లమెంట్‌లో వాగ్వాదం

- ఆప్ ఎంపీపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం
- హౌస్‌లోని వెల్‌లోకి దూకి నినాదాలు
- సభ నుంచి సస్పెండ్ చేసిన రాజ్యసభ చైర్మన్



న్యూఢిల్లీ,జూలై24:
మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై పార్లమెంట్‌లో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య వాగ్వా దం జరిగిన నేపథ్యంలో ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్‌ను వర్షాకాల సమావేశాల మిగిలిన కాలానికి రాజ్యసభ నుంచి సస్పెండ్ చేశారు. హౌస్‌లోని వెల్‌లోకి దూకి నినాదాలు చే శారనే ఆరోపణతో రాజ్యసభ చైర్మన్ హెచ్చరించినప్పటికీ వెనక్కి వెళ్లేందుకు నిరాకరించి నందుకు సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేశారు. సభలో అనుచిత ప్రవర్తన కారణంగా ఆప్ ఎంపీని వర్షాకాల సమావేశాల మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్‌కర్ ప్రకటించారు. ఈ ఉదయం 11గంటలకు రాజ్యసభ సమావేశం కాగానే ప్రతిపక్ష సభ్యు లు మణిపుర్ అంశాన్ని లేవనెత్తారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే సభ వాయిదా పడిం ది. అనంతరం 12 గంటలకు రాజ్యసభ తిరిగి ప్రారంభమవ్వగా.. పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. మణిపుర్ అంశంపై ప్రధాని మోడీ సభకు వచ్చి ప్రకటన చేయాలని డి మాండ్ చేస్తూ విపక్షాలు నినాదాలు చేశాయి. ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేం దుకు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అనుమతించారు. జలశక్తి మంత్రి గజేంద్ర షెకావత్ తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నప్పుడు, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సభ వెల్‌లోకి దూకి నినాదాలు చేయడం ప్రారంభించారని ఆరోపించా రు. విపక్ష ఎంపీలు రూల్ 267కింద చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నప్పుడు ప్రశ్నోత్తరాల సమయం కొనసాగడానికి అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సంజయ్ సింగ్ నిరసన వ్యక్తం చేశారు. వెనక్కి వెళ్లాల్సిందిగా చైర్మన్ ఆయనను హెచ్చరించారు.

### బీఆర్ఎస్ ఓ లక్ష్యం కోసం...

# పుట్టిన పార్టీ : సీఎం కేసీఆర్

హైదరాబాద్,జూలై,24:
బీఆర్ఎస్ రాజకీయాల కోసం కాకుండా.. ఓ లక్ష్యం కోసం పుట్టిన పార్టీ అని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పునరుద్ఘాటించారు. యాదాద్రి భువనగిరికి చెందిన డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు సర్పంచులు, నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలకు సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రాజకీయం కోసం కాదు.. ఒక లక్ష్యం కో సం పుట్టిన పార్టీ అని తెలిపారు. తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్భవించిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. గతంలో ఎంతోమంది చాలా పెద్దలు ఉద్యమంలో పని చేశారని, ఎందరో త్యాగాలు చేశారన్నారు. ప్రస్తుతం నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను సరఫ రా చేస్తున్నామన్నారు. 24 గంటల విద్యుత్ ఇవ్వడానికి అధికారులతో మాట్లాడానని, కరెంటును కొనాల్సి వస్తుందంటే ఎంత ఖర్చయినా పర్వా లేదని చెప్పినట్లు గుర్తు చేశారు.



దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యుత్ అందిస్తున్నామన్నా రు. మూడు గంటల విద్యుత్ అంటే రైతులు తిట్టుకుంటు న్నారన్నారు. ఆ తర్వాత ఉద్యమం నీరుగారిపోయినా.. మళ్లీ స్టార్ట్ చేసి కొట్లాడామని, ఇదంతా కండ్ల ముందు జరిగిన చరిత్ర అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో అనేక అవమా నాలు, అవహేళనలు ఎదుర్కొన్నామని, భగవంతుడి ద య, తెలంగాణ ప్రజల అదృష్టంతో చాలాగొప్పగా రాష్ట్రా న్ని సాధించుకుంటామన్నారు.

# పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**మరో నాలుగు రోజులు రాష్ట్రంలో అత్యంత భారీ వర్షాలు - రెడ్ అలెర్ట్ జారీచేసిన వాతావరణ శాఖ**



హైదరాబాద్,జూలై,24: తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు వారం రోజులపాటు కురుస్తూనే ఉన్నాయి. దీని ప్రభావంతో జంట జలాశయాలకు వరద ఉధృతి పెరిగింది. చెరువులు,నాలాలు పొంగిపొర్లుతున్నాయి. అది రానున్న నాలుగు రోజులు తెలంగాణ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. రానున్న 24 గంటల్లో దక్షిణ ఒరిస్సా, ఉత్తరాంధ్రప్రదేశ్ దగ్గరలోని వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో మూడు నుండి నాలుగు రోజులు విస్తారంగా పాఠశాల అనేక చోటు కొలిచే అవకాశం ఉంది. అలాగే భారీ నుండి అతి భారీ వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావం వల్ల మూడు రోజులపాటు రాష్ట్రానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు భారి నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన.

### హైదరాబాద్ వాసులకు

# పాముల భయం



హైదరాబాద్,జూలై,24: హైదరాబాద్ నగరంలోని జంట జలాశయాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నాలుగు రోజులుగా హైదరాబాద్ వ్యాప్తంగా సిటీ శివారు ప్రాంతాల్లో కు రిసిన భారీ వర్షాలకు నిండుకుండల్లా మారాయి. రెండు ప్రాజెక్టులు కూడా పూర్తిస్థాయి నీటి మట్టాలకు చేరుకున్నాయి. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగ ర్‌కు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. దాంతో.. జలమండలి అధికారులు వరద నీటిని మూసీలోకి వదులుతున్నా రు. అటు వర్షాలతోపాటు.. హైదరాబాద్ వాసులకు పాముల భయం వెంటాడుతుండటం ఆదోళన కలిగిస్తోంది. ఐదు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటం, జలశయాలకు వరదలు పొటెత్తడంతో ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ ఫోన్ల తాకిడి పెరిగింది.

### మరోమారు అధికారం

# బిఆర్ఎస్‌దే


- అభివృద్ధి,సంక్షేమం మా లక్ష్యం
- ప్రజల అండదండలే కొండంత బలం
- మంత్రి వేముల ప్రశాంతరెడ్డి



*హైదరాబాద్,జూలై,24: అభివృద్ధి చేసేవారిని ప్రజలు ఆదరిస్తారని తెలంగాణ ప్రజలు రుజువు చేశారని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వ ంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ సర్కార్ పని చేస్తున్నదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరవాత సిఎం కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు కారణంగా తెలంగాణ స్వరూపం మారిందని మంత్రి అన్నారు.*

దీంతో కాంగ్రెస్,బిజెపిలకు భంగపాటు తప్పద న్నారు. గత ఎన్నికల్లో గెలుస్తామంటూ విర్రవీగి న ఈ రెండు పార్టీలకు ప్రజలు చెంపదెబ్బ కొట్టి తీర్పు చెప్పడంతో చతికిల పడ్డారని అన్నా రు. వచ్చే ఎన్నికల్లో కూడా మళ్లీ అదే జరగగ బోతున్నదని అన్నారు. తెలంగాణలో ఇక బి ఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఎదుగిందని ఆయన అన్నారు. ప్రజలే తమ పథకాల ప్రచారకర్తల న్నారు. సంక్షేమం,అభివృద్ధి కళ్లకు కనినిస్తోందని అన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న వారికి షాక్ ఇచ్చేందుకు రైతు లు,ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. బం గారు తెలంగాణ నిర్మాణానికి కృషి చేస్తున్న బిఆర్ఎస్‌కు పట్టం కట్టిన ప్రజలు,మళ్లీ కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం రావాలని కోరుకుం టున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎన్నో అవమానాలు, భరించి లక్ష్యాన్ని సాధించారని గుర్తు చేశారు. ఉద్యమ నేత కేసీఆర్ వల్లే తెలంగాణ బాగు పడుతుంద ని ప్రజలు అధికారాన్ని అప్పగించారని తెలి పారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా కెసి ఆర్ పాలన సాగుతోందని అన్నారు. రేపటి తెలంగాణ బిడ్డల కోసం ముఖ్యమంత్రి కేసీఆ ర్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఆ పనులను కొనసాగించేందుకు పార్టీపటిష్టంగా ఉండాల నీ,అప్పుడే బంగారు తెలంగాణ సాకారమవు తుందని వివరించారు. మరోమారు బిఆర్ఎ స్ అధికారంలో ఉంటేనే అభివృద్ధి,సంక్షేమం కొనసాగుతుందన్నారు.రాష్ట్రాభివృద్ధికి అడ్డుప డుతున్న వారిని గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆ ర్‌కు మద్దతుగా నిలవాలని తెలంగాణ సమా జాన్ని కోరుకుంటున్నామని అన్నారు. ఈ ఐ దేళ్లలో 60 ఏళ్లలో జరగని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కే సీఆర్ చేపట్టారని, ఒక్క వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే రైతుబంధు, బీమ పథకం, నిరం తర కరెంట్ విప్లవాత్మకమన్నారు.

## ప్రజానాడి




### రాజేశ్వర్ రావు విగ్రహం ఆవిష్కరించడం

# అదృష్టంగా భావిస్తున్నా...

### గాణ అభివృద్ధిని చూసి ఆయన సంతోషపడేవారు - మంత్రి హరీష్ రావు

హుజూరాబాద్,,జూలై,24:
హుజూరాబాద్ పట్టణంలో మాజీ రాజ్యసభ సభ్యుడు వొడితేల రాజేశ్వర్ రావు విగ్రహాన్ని ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆవిష్క రించారు. అనంతం హరీష్ రావు మాట్లాడుతూ.. రాజేశ్వర్ రావు విగ్రహం ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2001 తరువాత నాకు రాజేశ్వర్ రావుతో సానిహిత్యం పెరిగిందని అన్నారు. రాజేశ్వర్ రావు బ్రతికి ఉంటే ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిని చూసి సంతోష పడేవారని తెలిపారు. రాజేశ్వర్ రావు వ్రాసే సాహిత్యాలు,వ్యా సాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి చాలా దోహదపడ్డాయని అన్నారు. గల్లీ నుండి ఢిల్లీ దాకా ఎదిగిన వ్యక్తి రాజేశ్వర్ రావు, ఉరి పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న మహనీయుడు అని తెలిపారు.



తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కృషి చేసిన వ్యక్తి రాజేశ్వర్‌రావు అని తెలిపారు. ఆ రోజుల్లో నక్సలైట్లు అంటే భయపడేవారు రాజకీయ నాయకులు కానీ నక్సలైట్లు కూడా ఇష్టపడే వ్యక్తి రాజేశ్వర్ రావు అని అన్నారు. ఆ కుటుంబం నుండి నేను కూడా చాలా నేర్చుకున్నానని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా ఎంత ఎదిగిన తన స్వగ్రామం మాత్రం మర్చిపోనీ వ్యక్తి రాజేశ్వర్ రావు అని మంత్రి హరీష్ రావు అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మంత్రి హరీశ్ రావు అన్నారు. చెత్త వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నడక,చెత్త సేకరణ ద్వారా ఆరోగ్యంతో స్వచ్ఛ్ టౌన్ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఇందులో భాగంగా 'మా చెత్త మనదే' అంటూ సిద్దిపేటలో ప్రచారం నిర్వహించారు.

ISRO

### మరో భారీ ప్రయోగానికి

# ఇస్రో సిద్ధం..!

**ఈ నెల 26న ప్రయోగించనున్న ఇస్రో**
**ఏడు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం**

న్యూఢిల్లీ,,జూలై,24: ప్రపంచం మొత్తం ఆసక్తిగా భారత్‌వైపు చూసేలా చేసినా ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 ప్రయోగం తర్వా త మరో భారీ ప్రయోగానికి సిద్ధం అవుతోంది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో)..చంద్రునిపైకి వెళ్లే మార్గంలో చంద్రయాన్-3 మిషన్‌ను ప్రారంభించిన కొన్నిరోజుల తర్వాత,ఇస్రో తనతదుపరి భారీ ప్రయోగానికి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చింది భారత అంతరిక్ష సంస్థ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మిషన్‌ను ఈ నెల 26న ప్రయోగించనుంది. శ్రీహ రికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి ఉపగ్రహం సహా మరో ఆరు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టనుంది.. ఈ ఏడాది ఏప్రిల్ లో విజయవంతంగా ప్రయోగించిన మిషన్ మాదిరిగానే దాని కోర్-అలోన్ మోడ్‌లో కాన్ఫిగర్ చేయబడింది.

## మైనారెడ్డి పుట్టినరోజు అన్నదానం



**జనగామ జూలై 24 (ప్రజామంటలు):**
మైనారెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నయ్య ప్రశాంత్ రెడ్డి జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా సిస్టర్ జన్మదిన వేడుకలు జరిపించారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, రాజేశ్వరి, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు, సల్ల మహేష్, నల్ల వంశీ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్, జగిత్యాల

### - జిల్లా అధ్యక్షుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్ కార్యదర్శిగా అల్లె రమేష్



**జగిత్యాల జులై 24 (ప్రజామంటలు)**
కరీంనగర్ పట్టణంలో ఆదివారం తెలంగాణ ఇంటిగ్రెటెడ్ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్ లో 33 జిల్లాలకు సంబందించిన జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, ట్రెజరర్ లను నియమించగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా అల్లె రమేష్, కోశాధికారిగా, సామల ప్రవీణ్ లను నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ఇ. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వి. నరేందర్ తెలిపారు. ఈ నియామకం 2 సంవత్సరాల వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో 3వ సారి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ జగిత్యాల జిల్లా లో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని నియమించి కరాటే అభివృద్ధికి పాటు పడతానని జగిత్యాల జిల్లా నుండి కరాటే క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పథకాలు సాధించే విధంగా శిక్షణ ఇప్పించి జగిత్యాల జిల్లాకు పేరు తెస్తామని అలాగే తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ వసంత్ కుమార్, చీఫ్ పాట్రన్ సి. రాజు, రాష్ట్ర అధ్యక్షులు ఇ. శ్రీనివాస్, కార్యదర్శి వి. నరేందర్, ట్రెజరర్ సాయి కుమార్, సీనియర్ మాస్టర్ లు యం లింగయ్య, వేణుగోపాల్, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడుపుతున్న, ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి.



**జగిత్యాల జులై 24 (ప్రజామంటలు)**
జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో మద్యం సేవించి వాహనాలు నడిపి, ట్రాఫిక్ నియమాలు పాటించని 26 మందికి ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో గల కౌన్సిలింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని అన్నారు. కౌన్సెలింగ్ వచ్చిన వారిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ప్రతి రోజూ జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ నియమాలు విషయమై ప్రత్యేకంగా తనిఖీలు చేపడుతూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారి విషయంలోనూ పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు. మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి అన్నారు. ఈ సందర్భంగా ఓవర్ స్పీడ్/ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం/ రాంగ్ సైడ్ డ్రైవింగ్/సెల్ ఫోన్ డ్రైవింగ్/ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో, వీడియో ద్వారా అవగాహన కల్పించారు. మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని మరియు వాహనము నడుపునపుడు హెల్మెట్ తప్పకుండా దరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ యస్ఐ కృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి

### - మహిళల రక్షణ కొరకే షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు

### - షీ టీం పని తీరుపై సమీక్ష సమవేశంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కం



**జగిత్యాల జులై 24 (ప్రజామంటలు)**
విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో షీటీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంల పని తీరు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళల పై నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాలచర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783, డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. జిల్లాలో గత ఆరు నెలల్లో షీ టీమ్స్ బృందాలు ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై 69 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సుమారు 7000 మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. షీ టీమ్ ద్వారా 27 ఫిర్యాదులు రాగాఎఫ్ ఐ ఆర్ లు,13 పెట్టి కేసులు లు నమోదు చేయడం జరిగింది.మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న 11మందికి వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్బిఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, షీ టీమ్ ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

## కొడిమ్యాల హైస్కూలులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కొడిమ్యాల జూలై 24 (ప్రజామంటలు):**
కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర ఐటీ అండ్ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని హైస్కూలు లోని 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులను అందజేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కొడిమ్యాల ఎంపీపీ మేనేని స్వర్ణలత రాజనర్సింగరావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థినీ విద్యార్థులు టీచర్లు చెప్పిన విద్యను శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యం నెరవేర్చుకునే దిశగా ప్రయత్నాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగారావు, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, ఎంపీటీసీ సామల లక్ష్మణ్, ఊట్కూరి మల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నసిరుద్దీన్, భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ,వివిధ గ్రామాల సర్పంచులు గరిగంటి మల్లేశం, ఏగుర్ల తిరుపతి, పిల్లి మల్లేశం, మల్యాల మహిపాల్,



భారసపట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,
మండల యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేరెళ్ల మహేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ సుకూర్, రైతు విభాగం మండల అధ్యక్షులు బండి రాజు, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, మొగిలి రాకేష్, కాయిత జలజ రాజు, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కోలాపురం రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ మహంకాళి గంగరాజం, నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, పర్లపల్లి ప్రభు దాస్, రాజ్ పాల్, బైరి వెంకటి, పర్లపల్లి భాస్కర్, ఆకునూరి మల్లయ్య, తైదల శ్రీనివాస్, సుంకే నరేష్, అరుణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించాలి



**జనగామ జూలై 24 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సోమవారం రఘునాథపల్లి మండలం మంగళబండ తండా కు చెందిన రొయ్యల యాదగిరి, తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూములు ఆక్రమణకు గురవుతున్నాయని కాపాడవలసిందిగా దుంపల సంపత్ దరఖాస్తు చేశారు. జనగామ పట్టణం దుర్గా నగర్ కాలనీ సిసి రోడ్డు డ్రైనేజీ పనులు చేయవలసిందిగా కాలనీవాసులు శ్రీనివాస్ తదితరులు కోరారు.జనగామ జిల్లా వడ్లకొండ గ్రామం కు చెందిన గడ్డం చంద్రయ్య, తను గత నాలుగు సంవత్సరముల నుండి పక్షవాతంతో బాధపడుతున్నాను. వికలాంగుల పేన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. వెంకిర్యాల గ్రామానికి చెందిన తల్లం బుచ్చి రాములు, తండ్రి కృష్ణమూర్తి, శ్రీహరి తదితరుల మధ్యలో వారసత్వ భూ సమస్యలు ఉన్నందున పరిష్కారం అయ్యేంతవరకు రైతుబంధు నిలిపివేయాలని దరఖాస్తు చేశారు. దేవరుప్పుల మండలం, బంజర గ్రామానికి చెందిన, పట్టురి కోటయ్య, తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. చెన్నూరు గ్రామానికి చెందిన చేలూరి అంజయ్య పట్టేదారు పాసు పుస్తకం ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. ఇలా తదితర సమస్యలపై జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ 31, డి ఆర్ డి ఓ 12, డిఎస్ఓ 2, జడ్పీ సీఈవో 1, డిపిఓ 4, మొత్తం కలిపి (50) వివిధ శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో లు మురళీకృష్ణ, సుహాసిని, డిఆర్డిఓ పిడి రామిరెడ్డి, జెడ్పిసిఓ వసంత, డిపిఓ రంగాచారి, సిపిఓ ఇస్మాయిల్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏకే మనసురి, ఏతేశాం అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### - హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపీపీ

**ఎల్కతుర్తి జూలై 24 (ప్రజామంటలు):**
మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంచి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ%ూ%. రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెల్లడంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మాజీ ఎంపీపీ మహిళ అధ్యక్షురాలు మేకల కోమల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ కార్యదర్శి జడ్సన్,



జాగృతి అధ్యక్షులు విక్రమ్ గౌడ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్ యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, గుండా ప్రతాప్ రెడ్డి, రాజేశ్వరరావు, చంద్రమౌళి దేవేందర్ రావు నాగేశ్వర్ రాజు సమ్మయ్య శ్రీనివాస్ ప్రేమ్సాగర్ రావు సూరయ్య యువ నాయకులు కార్తీక్ రాజ్ కుమార్ సాంబరాజు నరేష్ ప్రవీణ్ నవీన్ అనిల్ మహిళలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర జూనియర్ లెక్చరర్ల సమస్యలపై ఇంటర్మీడియట్ కమిషనర్, నవీన్ మిట్టల్ కు వినతిపత్రం



**జనగామ జూలై 24 (ప్రజామంటలు):**
జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్స్ జేఏసీ చైర్మన్ సి.హెచ్. కనక చంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఇంటర్మీడియట్ కమిషనర్ నవీన్ మిట్టల్ ని కలిసి చరిత్ర జూనియర్ లెక్చరర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యపై వినతి పత్రం చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. పోతరవేణి తిరుపతి సమర్పించారు. ఆధునిక అవకాశాలకు అనుగుణంగా ఇంటర్మీడియట్ లో హెచ్.ఇ.సి. కోర్సును నవీకరణ చేయ్యాలని కొరగా కమీషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కమిషనర్ ను కలిసి వారిలో చరిత్ర పరిరక్షణ సమితి సభ్యులు రాంచంద్రయ్య, మంగ్యా నాయక్, సీతారామయ్య, డా. వరూధిని, ప్రణిత, వందన తదితరులు పాల్గొన్నారు.

## జిపి సిబ్బంది సమ్మె, సమస్యలు పరిష్కరించాలి



**వేలేరు జూలై 24 (ప్రజామంటలు)**
వేలేరు మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మండలంలోని వివిద గ్రామాల గ్రామ పంచాయతీల సిబ్బంది సోమవారం సమ్మె చేసారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....18 రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే జిపికార్మికులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు పదిలక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మండల అద్యక్షులు నోముల రమేశ్, ఉపాధ్యక్షులు మ్యాక వెంకటేశ్, గౌరవ అద్యక్షులు చింతల సాంబయ్య, కార్యదర్శి ఏనుట్ల వీరన్న, గ్రామాల పారిశుద్య సిబ్బంది, కారోబార్లు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ భాస్కర్

### - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**జగిత్యాల జులై 24 (ప్రజామంటలు)**
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 37 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## మంత్రి కెటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కనాటిన జెడ్పీ చైర్ పర్సన్

**జగిత్యాల జులై 24 (ప్రజామంటలు)**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో మొక్కను నాటిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... హైదరాబాద్ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన ఘనత మంత్రి కెటిఆర్ దేనని



కొనియాడారు. ప్రపంచంలోని ప్రముఖ కంపనీలు తెలంగాణ వైపు చూస్తున్నాయంటే అది కెటిఆర్ చొరవేనన్నారు. మంత్రి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు.

## హెచ్2హెచ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ




మొయినాబాద్ జూలై 24 (ప్రజామంటలు):
హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మొయినాబాద్ మండల పరిధిలో ఉన్న జడ్ పి. హెచ్.ఎస్ ఆందాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులు దాతల సహకారంతో విద్యార్థులకు నోటుపు స్తకాలు పంపిణీ చేసినట్టు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. దాత విద్యుత్ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ బి. సుచిత్ర సహకారంతో 22 మంది విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 6 నోటు పుస్తకాలు చొప్పున పంపిణీ చేశారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ గత 8 సంవత్సరాల నుంచి మా స్కూల్ లో 10వ తరగతి చదువుతున్నా విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ఫీజులు, ఎగ్జామినేషన్ కిట్స్ అందిస్తున్నారని తెలిపారు. దాతలకు, ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, సంజీవ కుమార్, సంగీత, నరేష్ బాబు, సంపూర్ణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యంకోరుట్ల ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు



కోరుట్ల టౌన్ జులై 24 (ప్రజామంటలు)
తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ఈ ప్రాంత అభివృద్ధి ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. కోరుట్ల మండలంలోని ఐలాపూర్ రైతు వేదిక ఆధ్వర్యంలో ఆరు క్లస్టర్ల గ్రామ రైతులతో ఎమ్మెల్యే సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు పస లేని విమర్శలు చేస్తున్నాయని,తెలంగాణ ప్రాంత అభివృద్ధి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఉన్నదని ఇంత అభివృద్ధి కనబడుతున్న ప్రతిపక్షాలు చూడలేకపోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కరోనా కాలంలో ఉన్న విషమ పరిస్థితులను ఎదుర్కొని డా. కల్వకుంట్ల సంజయ్ ఆక్సిజన్ అందించి ఎందరికో సహాయం చేశాడని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా వ్యవసాయానికి 24గంటలు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతానికి ఒరిగింది ఏమి లేదని కాంగ్రెస్ హయాంలో ఈ ప్రాంతం చాలా వెనుక బడిందని రేవంత్ రెడ్డి పసలేని విమర్శలు చేస్తున్నాడని దుయ్య బట్టారు తెలంగాణ ప్రాంత రైతులందరి దీవెనలతో మూడోసారి కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అన్నారు. రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో యంపిపి తోట నారాయణ,సర్పంచ్ పిడుగు రాధ సందయ్య, దారిశెట్టి రాజేష్, ఐలాపూర్, యూసఫ్ నగర్ ఎంపిటిసిలు బోడ గంగాధర్, గుగ్గిళ్ల ప్రియాంక, చీటీ వెంకట్రావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నియంత్రణకై పటిష్టమైన ఏర్పాట్లు

జనగామ జూలై 24 (ప్రజామంటలు)
కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నియంత్రణ కొరకై జిల్లాలో పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, మొదలగు వ్యాధుల నియంత్రణ కోసం జిల్లాలోని 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించడం అత్యవసర మందులు పంపిణీ మెడికల్ కిట్ ఇవ్వడం జరుగుతుందని, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రత్యేక



బృందాలు ఇంటింటికి జ్వరం సర్వే నిర్వహించి పరీక్షలు చేయడం ద్వారా జిల్లాలో జ్వరాల ఇతర వ్యాధులను నియంత్రించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్స్ ఆశ, ఎంఎన్ఏం, ప్రత్యేక బృందాలు (441) ద్వారా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని ఇప్పటివరకు 47141, ఇండ్లలో సర్వే చేయగా (933) జ్వరాల బారిన పడినవారు గుర్తించడం జరిగిందని, వారికి తగిన జాగ్రత్తలు సూచనలు ఇస్తూ మందులు, మెడికల్ కిట్స్ పంపిణీ చేశామని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం ద్వారా పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా దోమల పెరుగుదల అరికట్టడం కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆర్ డి టి కిడ్స్ సప్లై చేయడం జరుగుతుందని, జిల్లాలో జ్వరంతో బాధపడుతున్న వారిని రక్త పరీక్షల నిమిత్తం తెలంగాణ హబ్ కు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసి వైద్య పరీక్షలు ప్రత్యేక బృందాల నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తాము

### -జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




జగిత్యాల జులై 24 (ప్రజా మంటలు):
సమాజంలో ట్రాన్స్ జెండర్ల సముచిత స్థానం కల్పించేందుకు గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో 20 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులను అదనపు కలెక్టర్లతో కలిసి, కలెక్టర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ట్రాన్స్ జెండర్లకు సమాజంలో గుర్తింపు కల్పించడానికి ఐడెంటిటి కార్డులను జారీ చేయడం, ప్రభుత్వ నిబంధలకు అనుగుణంగా చట్ట ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో వారికీ ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా వారికి ఓటు హక్కు కల్పించడానికి ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, జిల్లాలోని 18 ఏళ్లు నిండిన ట్రాన్స్ జెండర్లకు ఓటు హాక్కు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికి 17 మంది పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో, అధికారుల పర్యవేక్షణలో ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్ల పేర్లను నమోదు చేయడం, ఫ్లాగింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రానున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా ముందస్తు ఎన్నికల విధులను జిల్లా యంత్రాంగం చేపడుతున్నారని, అధికారులకు కేటాయించబడిన విధులను నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. కళాశాలల్లో అంబాసిడర్లను నియమించాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లపై అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో ఐడిఓసి కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓ కార్యాలయాలలో, ధర్మపురి సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో ఈ.వి.యం. ల వినియోగంపై ప్రయోగాత్మక అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో 5 ప్రత్యేక వాహనాల ద్వారా ప్రజలకు ఎలక్ట్రానిక్ యంత్రాల వినియోగంపై శిక్షణ, అవగాహన కల్పించే విధంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాకవి జాషువా కు ఎం.ఆర్.పి.ఎస్ ఘన నివాళులు

జనగామ జూలై 24 (ప్రజామంటలు)
వడగాల్పు నా జీవితమైతే వెన్నెల నా కవిత్వమన్న నవయుగ కవి



చక్రవర్తి, విశ్వమానవ సమానత్వం కోసం గర్జించిన కవి సామ్రాట్ విశ్వనరుడు మహాకవి గుర్రం జాషువా అని ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.... నాకు ఇద్దరు గురువులు ఒకటి పేదరికం, మరొకటి కులమత భేదమని ప్రకటించి వాటిలో ఒకటి సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచిందని చాటిన మహనీయుడని అన్నారు. గబ్బిలం, పిరదౌసి, తాజ్ మహల్ లాంటి ఎన్నో ఖండకావ్యలు రచించి ప్రతి వస్తువును, ప్రాంతాన్ని జలిస్తూ సాహిత్య ప్రపంచానికి, సమాజ అభ్యున్నతికి తన కవితాక్షరాలతో తెలుగు కవిత్వం గర్వించదగ్గ కవి శిఖరంగా నిలిచిన జాషువా స్ఫూర్తితో దండోరా సాహిత్య ప్రయాణాన్ని కొనసాగిస్తామని అన్నారు. జాషువా 52వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళ్లు అర్పిస్తున్నామని, వారి ఆశయ స్వప్నాన్ని సాకారం చేసేలా శ్రమిస్తామని, కుల, మత, వాస్తవికతను, అంటరానితనాన్ని, పేదరికాన్నీ, దోపిడీలను, స్త్రీల పీడనాన్ని శక్తివంతమైన కవిత్వంగా మలిచి మూఢచారాలపై తిరగబడ్డ విశ్వనరుడు, ఆధిపత్య కుల దూరహంకారాన్ని ఖండించి చెప్పులు కుట్టువాడి సేవకు అప్పుపడ్డది సుమీ భారతావని అంటూ దళితుల హృదయ వేదనను అద్భుతంగా ఆవిష్కరించిన సహజ కవి జాషువా అన్నారు. 'రాజు మరణించే నొక తార రాలిపోయే కవియు మరణించే నొకతార గగణమెక్కె రాజు జీవించే రాతి విగ్రహములయందు సుకవి జీవించే ప్రజల నాలుకల యందు' అని చాటిన సుకవి, 'ఎవడెవడు బ్రహ్మకు పుట్టారో మాకు తెలియదు కాని మేము మాత్రం అమ్మకే పుట్టాం' అంటూ మనిషిని, మనిషిగా చూడని ఈ వ్యవస్థపై అక్షర పెనుమంటై మండిన మహాకవి, కవిత్వం గర్వించదగ్గ కవి శిఖరం గుర్రం జాషువా సేవలను స్మరిస్తూ, వారి ఆశయ స్వప్నాన్ని సాకారం చేసేలా శ్రమిస్తామని అన్నారు.

# సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి

### - మాది సాయిబాబా విధానం..
### - మమ్మల్ని బాగా చూస్తే..మేము ప్రతి ఉపకారం చేస్తాం..
### -హైదరాబాద్ జిల్లా టీఎన్జీవో ప్రెసిడెంట్ ఎస్.ఎమ్. హుస్సేనీ (ముజీబ్)

సికింద్రాబాద్ జూలై 24 (ప్రజామంటలు)
ప్రభుత్వం వెంటనే కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్)ను అమలు చేయాలని, మధ్యంతర భృతి (ఐఆర్) ఇస్తూ పీఆర్సీ కమిటీ వేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని , జీవో నెం 317 ఉద్యోగాలకు న్యాయం చేయాలని హైదరాబాద్ జిల్లా టీ.ఎన్.జీ.వో ప్రెసిడెంట్ ఎస్.ఎమ్.హుస్సేనీ (ముజీబ్) డిమాండ్ చేశారు. గాంధీ మెడికల్ కాలేజీ హాల్ లో సోమవారం కాలేజీ, ఆసుపత్రి, ఈ.ఎస్.ఐ టీఎన్జీవో ప్రతినిధుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....తమ ఉద్యోగులది భగవాన్ సాయిబాబా విధానమని, తమను చల్లగా చూస్తే, తాము కూడ అలాగే ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. తెలంగాణ ఏ ఒక్కరి పోరాటంతో వచ్చింది కాదని, అందరి సమిష్టి కృషి, పోరాటం, త్యాగాలతో వచ్చిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తనకు ఎన్నో రాజకీయ పదవుల అవకాశాలు వచ్చిన టీ.ఎన్.జీ.వో బాధ్యతలను విడిచివెళ్ళలేదని, ఆనాడు అమరవీరులకు, ఉద్యోగులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇంకా ఉద్యోగ మిత్రులకు అండగా ఉంటున్నానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు విజ్ఞులుగా వ్యవహరించాలని, క్షణికా సుఖాలకు, తాత్కాలిక ఆనందాలకు లొంగవద్దని, తమ వెనక కుటుంబ బాధ్యత ఉందన్న సంగతి మరవవద్దన్నారు. అజ్ఞానులు లాగా సైబర్ చీటింగ్ లకు




గురై, బాధితులుగా మారకూడదన్నారు. పదవులు, ఉద్యోగాలు తాత్కలికమని, రేపు మాజీలం అయ్యాకా రోడ్డుపై వెళ్తుంటే ఎదుటి వారు గౌరవంతో నమస్కరించేలా జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం వచ్చే నెల 3న వేల మంది ప్రతినిధులతో ఉస్మానియా మెడికల్ కాలేజీ లో భారీ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా తమ డిమాండ్లతో కూడిన పోస్టర్ ను ముజీబ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా టీ.ఎన్.జీ.వో సెక్రటరీ విక్రమ్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, లైబ్రరీ వింగ్ ప్రెసిడెంట్ అయోధ్య, ఈఎస్ఐ విభాగం ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గాంధీ మెడికల్ కాలేజీ జనరల్ సెక్రటరీ లక్ష్మన్ రావు, గాంధీ ఆసుపత్రి అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, యాదిలాల్, ట్రెజరర్ శ్రావన్ కుమార్, ప్రతినిధులు జనార్ధన్, విజయలక్ష్మీ, ప్రసన్న ఆనంద్, విశ్వనాథ్, శ్రీనివాస్, గోపాల్, రాంచందర్, హనీఫ్, అక్బర్ పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి




జగిత్యాల జూలై 24 (ప్రజామంటలు)
బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే జగిత్యాల పట్టణానికి సంబందించి పేదల కోసం నిర్మిస్తున్న 4500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన వారికి పంపిణీ చేస్తామని జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. సోమవారం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తాత్సరం చేయకుండా అర్హులైన వారికి పంపిణీ చేయాలనే డిమాండ్ చేస్తూ బిజెపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టగా భారీ సంఖ్యలో లబ్దిదారులు హాజరయ్యారు.
నిరసన కార్యక్రమంలో పాల్గొన్న భోగ శ్రావణి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు పేదలకు అందజేస్తామని చెబుతూ వారికి అందజేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఇళ్ళు కొన్ని ప్రాంతాల్లో కూలిపోయే పరిస్థితి ఉందని, వాటిని అర్హులైన పేదలకు పంచకుండా తాత్సరం చేయడం సరికాదన్నారు. ఇదిగో, అదిగో అంటూ పేదల ఓట్లు దండుకొని ఎన్నికల్లో లబ్దిపొందడానికే బిఆర్ఎస్ ఈ స్కీమ్ పెట్టినట్లుందని శ్రావణి ఎద్దేవా చేశారు. జగిత్యాల సమీపంలోని నూకపెల్లిలో అర్బన్ కాలనీ పేరుతో నిర్మిస్తున్న 4500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో కొన్ని పూర్తయ్యాయని వాటిని అర్హులైన వాటికీ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని అలాగే నిర్మాణంలో ఉన్న ఇళ్లను కొత్తవారికి ఇవ్వాలని శ్రావణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నిరుపేద సంచార జాతి కులస్తులకు బాత్రూంలను నిర్మించిచేయూతనిచ్చిన డాక్టర్ సుధ సుగుణాకర్ రాజు



జనగామ జూలై 24 (ప్రజామంటలు):
నిరుపేదలు సంచర జాతి కులస్తులు గత కొన్ని సంవత్సరాల నుండి బాత్రూంలు లేక ఆరు బయటనే స్నానాలు చేస్తూ ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో మేము సైతం అంటూ వారికి అండగా ఉండేందుకు సిద్ధమై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డాక్టర్ సాబ్ కు ప్రజలు జేజేలు పలికారు. కేటీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం 1వ వార్డులో తన సొంత ఖర్చులతో బాత్రూంలను నిర్మించి వాటిని వారికి అప్పగించడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ సుధా సుగుణాకర్ రాజు నేపథ్యంలో అప్పగించారు. వర్షంలో సైతం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎక్కడైనా నిరుపేదలు ఉంటే మేము సాయం చేయడానికి సిద్ధమంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న పగిడిపాటి సుధా సుగుణాకర్ రాజు దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. డాక్టర్ తనయుడు అర్జున్ వంశీ, అల్లుడు అలోక్ తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వార్డు అధ్యక్షులు ఎదునూరి బుచ్చయ్య, అంబటి రాజయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు బక్క రవి, వార్డు ప్రచార కార్యదర్శి మచ్చ కుమార్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి బీసీ సంక్షేమ సంఘం

### - నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా అల్లే పాండురంగ నియామకం

మెట్ పల్లి జులై 23 (ప్రజామంటలు)



ఈ నియామక పత్రం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కిష్టయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్రసత్యనారాయణ సూచన మేరకు రాష్ట్ర కార్యదర్శ ముసిపట్ల లక్ష్మీనారాయణ అల్లే పాండురంగ కి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ముసి పట్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవుడైన అల్లే పాండురంగ వివిధ సామాజిక కార్యక్రమంలో ముందుండి అన్నిటిలో భాగస్వామ్యం బీసీ చైతన్య పరిచిన ఆయన చేసిన బీసీల ఐక్యత పట్ల వేదికలపై మాట్లాడిన ప్రకారం ఆయనకు ఇవ్వడం జరిగిందని అన్నారు. అల్లే పాండురంగ మాట్లాడుతూ తనకు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమకం జరిపిన జాతీయ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. పలువురు ఆయనను అభినందించారు.

## పిఆర్టీయూ టిఎస్ సభ్యత్వ నమోదు



వేలేరు జూలై 24 (ప్రజామంటలు)
పిఆర్టీయూ టిఎస్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు వారోత్సవాలలో బాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పిఆర్టీయూ టిఎస్ వేలేరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. రవిందర్ రెడ్డి, యెర్ర తిరుపతి ల ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి ఉపాధ్యాయులకు సభ్యత్వం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ. మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు హున్యా నాయక్, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. భానుప్రసాద్ రెడ్డి, జెడ్పిహెచెస్ వేలేరు హెచ్. ఎం. పి. నాగకుమారి, ఉపాధ్యాయులు ఎం. శ్రీను విద్యానంద్, ఎస్ వీరయ్య, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల రూరల్ జూలై 24 (ప్రజామంటలు)
జగిత్యాల రూరల్ మండల జాబితాపూర్ గ్రామానికి చెందిన శ్యామల గ్రామీణ మహిళ స్వశక్తి సంఘం ధనలక్ష్మి సహజ ఉత్పత్తుల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, రైతు బందు మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచ్ మమత సతీష్, ఎంపీటీసీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ ఛైర్మెన్ రాజీ రెడ్డి, ఏపిడి సుధీర్, ఎంపిడిఓ రాజేశ్వరి, ఏపిఎం గంగాధర్, నాయకులు జలంధర్, కొత్తూరి తిరుపతి, మహేష్,రంజిత్, రాజు, దిలీప్, రమేష్, గంగారాం, సూర్య ప్రకాష్, శ్రీనివాస్, మోహన్, సర్పంచ్ నారాయణ గౌడ్,నాయకులు చిర్ర నరేష్, లక్ష్మన్, రాజు, సత్తి రెడ్డి, మోహన్ రెడ్డి, మహిళలు, తదితరులున్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక నిర్ణయాలు

ఉమ్మడి ఎపితో పోలిస్తే విడివడ్డ తెలుగు రాష్ట్రాల్లో విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తు న్నాయి. గతంతో పోలిస్తే బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి.మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెరిగింది. బలవర్ధక ఆహారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. స్కూల్ పరిసరాల్లో మార్పు కనిపిస్తోంది. పాఠశాలలను తీర్చి దిద్దుతున్నారు. ఔత్యాహికుల సాయంతో రూపురేఖలు మారుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ బాగస్వా మ్యంలో పోటీపడి అభివృద్ధి చేస్తున్నారు. స్కూల్ డ్రెస్సులు, ట్యాబులు, పుస్తకాలు ఇలా అన్నీ అందుబాటులోకి తీసుకుని రావడమే గాకుండా ఉచితంగా అందచేస్తున్నారు. విద్యను అందరికీ అంటే సామాన్యులకు కూడా అందుబాటులోకి తేవడం, పోటీ పరీక్షలను తట్టుకునేలా విద్యార్థులను తయారు చేయడంపై ఇద్దరు సిఎంలు దృష్టి సారించారు. ఎపిలో ప్రాథమిక స్థాయినుంచే ఆంగ్ల మాధ్యమాన్ని బోధించాలన్న పట్టుదలతో సిఎం జగన్ అమలు చేస్తున్నారు. నిజానికి ప్రైవేట్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంతో చదువుతున్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు అలాంటి చదువులు ఉండకూడ దన్న ప్రశ్న వేసుకోవాలి. ఇంగ్లీ మీడియం లేని కారణంగా ఇన్నాళ్లూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరడానికి ఆసక్తి చూపలేదు. కానీ ఇప్పుడు ఎపిలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్ఓ చేరడానికి ఆసక్తి చూపుతు న్నారు. అలాగే ఆంగ్ల మీడియం చదివిన వారెవరూ మాతృభాషను మరవడం లేదు. అలాగని మాతృభాష ను మరచి పోకుండా బోధన జరగాలి. ఆంగ్ల మీడియం అయినా తెలుగులో పట్టు సడలకుండా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులదే.. విద్యార్థులకు సంబంధించి బహుముఖ పరిజ్ఞానం అబ్బేలా చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ విద్య ఖర్చుతో కూడుకున్నది కావడం వల్ల ప్రభుత్వ విద్యను ప్రజలకు చేరువ చేయగలగడం నిజంగా అభినందించాల్సిందే. ఇందుకోసం పాఠశాలలను ఆధునీక రించడం, సౌకర్యాలు కల్పించడం, టీచర్లను నియమించడం వంటివి చేయాలి. నాడు-నేడు కింద పాఠశాలలను బాగు చేసే కార్యక్రమంలో ఎపిలో పెద్ద ఎత్తున సాగుతోంది. అలాగే ఆంగ్ల మాధ్యమంలో బోధనకు నిర్ణయాలు తీసుకున్నారు. ఫీజుల కోసం నగదు బదిలీ సాగుతోంది. ఇందుకు అనుగుణంగా ఇంగ్లీష్ బోధించే టీచర్లను రిక్రూట్ చేసి నియమించడం వల్ల అటునిరుద్యోగ సమస్య కూడా కొంత తీరుతుంది. అలాగే పేదలు ప్రైవేట్ స్కూళ్లకు లక్షల్లో తగులబెట్టాల్సిన ఆగత్యం ఉ ండడు. ఇకపోతే తెలంగాణలో గతంతో పోలిస్తే గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన
ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. అయితే తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్క లేదు. నిజానికి కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయ నాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులపరమైన హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇంతటి ఉదాత్తమైన పథకం ఎందుకనో ముందుకు సాగడం లేదు. నిజానికి ఇప్పటి వరకు సిఎం కెసిఆర్ చేస్తున్న పథకాలు ఒక ఎత్తయితే ఈ పథకం ఒక ఎత్తయ్యేది. తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయేది. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగి స్తుంది.
అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడు న్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల అసలు పథకం అటకెక్కిందన్న భావన కలుగుతోంది. ఎపి లాగా కెజి టూ పిజి ఉచిత ఆంగ్ల మాధ్యమ విద్యను ప్రవేశ పెట్టాలి. అలాగే తెలుగు మాధ్యమానికి ప్రాధాన్యతను పెంచాలి. ప్రస్తుతానికి విద్యా పరంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు కూడా మంచి ఫలితాలే ఇస్తున్నాయి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. ఇకపోతే ఇరు రాష్ట్రాల్లో ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసం స్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభించేలా చేస్తే ప్రైవేట్ జోలికి వెళ్లాల్సిన ఆగత్యం పట్టదు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ స్కాలర్షిప్ కు
# బాల రచయిత్రి గీస శ్రీజ ఎంపిక




ప్రతి సంవత్సరము కేంద్ర ప్రభుత్వం సాహిత్య సాంస్కృతిక రంగాలలో నిష్ణాతులైన బాలబాలికలకు జాతీయస్థాయిలో ఉపకార వేతనాన్ని మంజూరు చేసే విషయం మనకు తెలిసిందే. ప్రతి ఏడాది కేంద్ర సాంస్కృతిక వనరుల మరియు శిక్షణ కేంద్రం 30 మంది విద్యార్థులను ఎంపిక చేసి సంవత్సరానికి రూపాయలు 3600 లు విద్యార్థికి 20 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు మంజూరు చేస్తుంది. సాహిత్య విభాగంలో ఈ సంవత్సరం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కూర ఉన్నత పాఠశాలలో చదివిన గీస శ్రీజ ఇట్టి ఉపకార వేతనానికి ఎంపికైంది. గతంలో తెలంగాణలో తెలుగు భాషా సాహిత్యంలో ఒక్కరికి మాత్రమే ఈ స్కాలర్షిప్ మంజూరు అయింది. ఈ సంవత్సరం ఎంపికైన 30 మంది విద్యార్థులలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఏకైక విద్యార్థి గీస శ్రీజ కావడం విశేషం. ఈ స్కాలర్షిప్ ఎంపిక కొరకు గత సంవత్సరం 9 నుంచి 14 సంవత్స రాల వయస్సు గల పిల్లల నుంచి దరఖాస్తులను ఆహ్వానించి అందులో ఎంపిక చేసిన కొద్దిమందికి ఫిబ్రవరి మాసంలో ఆన్లైన్లో టెస్ట్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇందులో ప్రతిభా ఆధారంగా గీస శ్రీజ ఈ స్కాలర్షిప్ కు ఎంపికైంది. గీస శ్రీజ 9వ తరగతి చదువుతున్నప్పుడే కూర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి అశోక్ మార్గదర్శకం, సంపాదకత్వంలో "శ్రీజ కథలు" అను కథల పుస్తకం రాసింది. ఇందులో 20 పిల్లల కథలు ఉన్నాయి. ప్రధానంగా జంతువులు, పక్షులు, మానవుల నిజ జీవిత సన్నివేశాల ఆధారంగా గీస శ్రీజ ఈ కథలు రాసింది. కథలు రాయడాన్ని ఆరో తరగతి నుంచి ప్రధానోపా ధ్యాయులు పోరెడ్డి అశోక్ పిల్లలకు ఒక అలవాటుగా చేయడం జరిగింది. బాలిక దినోత్సవం సందర్భంగా 2022 సంవత్సరంలో శ్రీజకు కేంద్ర విద్యా శాఖ యంగ్ అచీవర్ అవార్డును అందించడం జరిగింది. అలాగే రాష్ట్రస్థాయి కథ రచన పోటీలలో బహుమతులను అందుకున్నది. ఉ పాధ్యాయ దర్శిని మాస పత్రిక నిర్వహించిన కథా రచన పోటీలలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి తో పాటు రూపాయలు 2000 నగదు పురస్కారాన్ని పొందడం జరిగింది. 2021 సంవత్సరపు చింతోజు బ్రహ్మయ్య-బాలమణి బాల ప్రతిభ పురస్కారానికి శ్రీజ ఎంపికైంది. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన కవితల పోటీలో పాల్గొని ప్రతిభ కనబరచడం జరిగింది. తెలంగాణ సారస్వతి పరిషత్ ఆధ్వర్యంలో ఈ ఏడాది మే నెలలో హైదరాబాదులో నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనంలో రాష్ట్రస్థాయిలో 20 మంది విద్యార్థులలో ఒకరుగా పాల్గొని తన రచన వ్యాసంగాన్ని అనుభవాలను పంచుకునీ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఏలూరి శివారెడ్డి, కార్యదర్శి జే. చెన్నయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. గీస శ్రీజ రచయిత్రిగా ఎదగడానికి రాష్ట్ర జాతీయ స్థాయి బాల సాహిత్య కారులైన గరిపెల్లి అశోక్, డాక్టర్ వి ఆర్ శర్మ, డాక్టర్ పత్తిపాక మోహన్ లు ఎప్పటికప్పుడు తగు సూచనలు సలహాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ స్కాలర్షిప్ కు ఎంపికైనందుకు ఆదిలాబాద్ శాసనసభ్యులు శ్రీ జోగు రామన్న గారు అభినందించారు. భవిష్యత్తులో శ్రీజ మరిన్ని రచనలను చేయాలని, తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. శ్రీజను జిల్లా విద్యాశాఖ అధికారి టి.ప్రణీత , జైనథ్ ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, సర్పంచ్ అడ్డి లతా వెంకటరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ అశోక్, గ్రామ పెద్దలు, ఉ పాధ్యాయులు అభినందించారు.

-పోరెడ్డి అశోక్, అదులాబాద్,
8374916403

## త్యాగానికి స్ఫూర్తి ప్రదాత హజ్రత్ హుస్సేన్
# వారం రోజుల పాటు మొహర్రం వేడుకలు




హిందువులు, ముస్లిం సోదరులూ సమిష్టిగా జరుపుకునే మొహర్రం ప్రత్యేకత సంతరించుకుంది. త్యాగానికి, మహోన్నత సనాతన సాంప్రదాయానికి, మత సామరస్యానికి ప్రతీక మొహర్రం వేడుక. మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఇది అరబ్బీ కేలండర్ యొక్క మొదటి నెల. ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియా లోని యూదులు, క్రైస్తవులతో సహా) ఈ కేలండర్ ను వాడేవారు. ప్రాచీనకాలంలో ఆషూరా దినం, అనగా ముహర్రం యొక్క పదవతేదీని, అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వముగాను పండుగగానూ జరుపుకునేవారు. పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం 'మొహరం'. ధర్మసంస్థాపన లక్ష్యంగా, నమ్మిన సిద్ధాంతాల కోసం పలువురు ప్రాణాలర్పించిన మాసం మొహర్రం. ధర్మసంస్థాపనార్ధం హజ్రత్ ఇమామ్ హుస్సేన్, హసన్ లు తమ ప్రాణాలను అర్పించి వందల సంవత్సరాలు గడిచినా అమరవీరుల త్యాగాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో స్మరిస్తూ, అమరుల త్యాగశీలతకు జోహార్లను అర్పించడం సత్సాంప్రదాయంగా ఆచరిస్తున్నారు. మొహర్రం మాసమంటే రక్తపు టేరులతో ఎర్రబారిన కర్బల మైదానం ముస్లిం సోదరుల కళ్లలో సజీవంగా సాక్షాత్కరిస్తుంది. ధర్మాధర్మాలకు జరిగిన సంఘర్షణ ఫలితమే కర్బల దుర్ఘటనగా ముస్లింలు భావిస్తారు. ఇస్లాం మత స్థాపకుడు ప్రవక్త మహమ్మద్ పరమపదించిన
అనంతరం నమ సమాజ స్థాపన కోసంప్రజాస్వామ్య పద్ధతిలో, సౌదీ అరేబియాలో తమ ప్రతినిధిని ఎన్నుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. తదనుగుణంగా మదీనా రాజధానిగా గల రాజ్యానికి హజ్రత్ అబూబకర్ తొలి ఖలీఫాగా ఎన్నుకొనగా, అనంతరం హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్ హజ్రత్ అలీలను ఖలీఫాగా ఎన్నుకున్నారు. వీరి పరిపాలన సమయంలో న్యాయం, ధర్మం నాలుగు పాదాలపై
నడిచాయని చెపుతారు. ధార్మిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వం వెల్లి విరిసిందంటారు. ఐదవ ఖలీఫాగా ప్రజలు ఇమాం హుస్సేన్ తమ ప్రతినిధిగా ఎన్నుకోగా, సిరియా ప్రాంతానికి గవర్నరుగా ఉన్న హజ్రత్ మివాయా అధికార దాహంతో ఖలీఫా పదవిని ఆశించి
పోటీపడగా, ఇరువర్గాల మధ్య యుద్ధానికి నాంది పలికింది. యుద్ధ పరిణా మాలను గ్రహించిన హుస్సేన్, రక్తపాత నివారణకై రణరంగం నుండి నిష్క్రమించి, ప్రజలు తమకు విశ్వాసంతో కట్టెట్టిన అధికారాన్ని త్యాగం చేశారు. పదవీకాంక్షాలోలుడైన మివాయ తన కుమారునికి పట్టం కట్టాలని ప్రజలపై ఒత్తిడి తెచ్చిన స్థితిలో, ప్రాణభయంతో ప్రజలు మివాయ కొడుకు యజీద్ రాజుగా గుర్తిస్తారు. అయితే ఈ చర్యలు ప్రజాస్వామ్య వాదులకు మింగుడు పడలేదు. తత్ఫలితంగా ప్రజలు రాజుకు ఎదురు తిరిగి ఉద్యమిస్తారు. ఉద్యమ నాయకత్వ బాధ్యతలను హజ్రత్ హుస్సేన్ కి అప్పగిస్తారు. ఇస్లాం నిబంధనల ప్రకారం ఏసమస్యకైనా చర్చలు సంప్రదింపులే పరిష్కార మార్గాలు కావడం మూలంగా, హజ్రత్ హుస్సేన్ సిరియా రాజధాని కుఫాకు సంప్రదింపులకై బయలుదేరి వస్తుండగా, రాజు యజీద్ విషయాన్ని తెలుసుకుని హుస్సేన్ రాజధానికి వెళ్ళి చర్చలు జరిపితే తన అధికారానికి ముప్పు వాటిల్లక తప్పదని గ్రహించి, హుస్సేన్ ను అడ్డుకోవడానికి పెద్ద సైన్యాన్ని పంపుతాడు. మార్గ మధ్యలో కర్బల మైదానంలో యజీద్ సైన్యం ఎదురై హుస్సేన్ పరివారాన్ని అడ్డగిస్తారు. దీనితో ఇరువర్గాల మధ్య భీకరయుద్ధం జరుగు తుంది. హుస్సేన్ పరివారం శత్రు సైన్యాన్ని చీల్చి చెండాడినా, కొంతకాలం యుద్ధం జరిగాక చివరకు హుస్సేన్ ఒక్కడే మిగులగా, మొహర్రం మాసం లోని పదో తేదీ శుక్రవారం హిజ్రీ 60వ సంవత్సరం నాడు హుస్సేన్ హెూరా హెూరీగా పోరాడుతున్న సమయంలో, సూర్యుడు అస్తమించే సమయం కావడంతో, కొంత వ్యవధి కావాలని అనుమతి గైకొనగా, శత్రువులు అదే అదనుగా భావించి, నమాజ్లో భాగంగా సిజ్దా చేస్తుండగా బాణాలతో దారుణంగా హతమార్చి, తలను మొండెం నుంచి వేరు చేసి, చేతులు ఖండించి బాణాలకు, బరిసెలకు తగిలించుకుని నాట్య విన్యాసాలు చేశారు. అట్టిరోజును ఇస్లాం మతస్తులు త్యాగ దినంగా పరిగణించి మొహర్రం జరుపు కుంటారు. ముహర్రంనెల పదవరోజు యౌమీ ఆషూరా. ముహమ్మద్ ప్రవక్త మనుమడైన హుసేన్ ఇబ్న్ అలీ, కర్బలా యుద్ధంలో అమరుడైన రోజు. ముహర్రం నెలను, "షహీద్ " (అమరవీరుల ) నెలగా వర్ణిస్తూ, పండుగలా కాకుండా, వర్థంతిలా జరుపుకుంటారు. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు. తెలుగు ప్రాంతా ల్లో, మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహర్రం పండుగను ముస్లిములే కాక అన్ని వర్గాల ప్రజలూ జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా సాగుతోంది. తెలంగాణలో పలుచోట్ల ఈ ముహర్రం పండుగను పీర్ల పండుగ అనే పేరుతో జరుపు కుంటారు. మొహర్రం వేడుకలు వారం రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# మంచి జంతువులు. (కథ)



అనగా అనగా ఒక అడవిలో అన్ని జంతువులు కలిసి మెలిసి ఉండేవి. హఠాత్తుగా ఒకరోజు జంతువులను పట్టుకొని, జూకు తీసుకొని పోవడానికి కొంతమంది వచ్చారు. ఆ విషయం తెలుసుకున్న కోయిల, వెళ్లి సింహరాజుకు చెప్పింది. వెంటనే సింహం అన్ని జంతువులతో సమావేశం పెట్టుకుంది. అప్పుడు అన్ని జంతువులు కలిసి ఆ వచ్చిన వాళ్ళ జాడను కనుక్కున్నాయి. ఆ సింహరాజు అక్కడికి వెళ్లాడు. కానీ అక్కడ, వాళ్లు సింహాన్ని వలవేసి పట్టుకున్నారు. అది చూసి జంతువులన్నీ ఆ మనుషులను ఎదిరించి, తమ రాజును విడిపించుకున్నాయి. ఇలా జంతువులన్నీ ఒకటిగా కలిసి ఉన్నాయి.

అశ్విని, సిక్స్ క్లాస్, ఇంగ్లీష్ మీడియం,
ఆస్వా చిల్డన్ లైబ్రరీ , షాద్ నగర్.

రెక్కల గుర్రం : అనగా అనగా ఒక అడవిలో రెక్కల గుర్రం ఉ ండేది. ఒక నెమలి కూడా ఉండేది. ఒకరోజు నెమలికి దాని రెక్కలు కనిపించలేదు. నెమలి బాగా ఏడ్చింది. నెమలి వాళ్ళ స్నేహితులను కలవడానికి వెళ్ళింది. తమ స్నేహితురాలు ఏడుస్తుందని దాని స్నేహితులు రెక్కల గుర్రంతో చెప్పాయి. రెక్కల గుర్రం ఇలా అంది. "నువ్వు ఏడవ వద్దు. నా రెక్కలు నీకు ఇస్తాను. నువ్వు బాధపడవద్దు" అంది. రెక్కల గుర్రం తన రెక్కలు నెమలికి ఇచ్చింది. నెమలి సంతోషించింది. అప్పట్నుంచి గుర్రానికి రెక్కలు లేవు.

ఎం మహేశ్వరి, 7వ తరగతి,
ఆస్వా చిల్డన్ లైబ్రరీ, షాద్ నగర్

స్నేహమే శ్రీరామరక్ష : రాజా రఘువర్మ తన రాజ్యానికి సమీపం లో ఉన్న అడవికి గుర్రంపై ప్రతివారం వేటకు వెళ్లేవారు. వేట ముగిసిన తర్వాత, ఒక కొలను దగ్గర గుర్రమును వదిలి చెట్టు నీడలో విశ్రాంతి తీసుకునే వారు. గుర్రం కు ఆ కొలనులో ఉన్న కప్పతో, చెట్టు మీద ఆడుకునే కోతితో, అక్కడికి వచ్చే రామచిలకతో స్నేహం కుదిరింది. రాజు విశ్రాంతి తీసుకునేంతవరకు గుర్రం వాటితో ఆడుకునేది కబుర్లు చెప్పుకునేది. గుర్రం కు చాలా ఆనందం వేసేది. ప్రతివారం రాజుగారు వేటకు వచ్చేవారు. అందువలన వారం వరకు గుర్రం మిత్రులను కలవడానికి ఎదురుచూసేది. ఆ వారం కూడా రాజుగారు వేటకు వచ్చారు. వేట పూర్తిఅయ్యాక కొలను దగ్గర గుర్రమును వదిలి చెట్టు నీడన విశ్రాంతి తీసుకున్నారు. రాజుగారు నిద్ర లేచాక రాజ్యానికి బయలుదేరుతూ గుర్రాన్ని పిలిచారు. కానీ గుర్రం దిగులుగా ఉండి కదల్లేదు. గుర్రానికి ఏమైంది అని ఆలోచిస్తుండగా చెట్టు పైన ఉన్న రామచిలక"మహారాజా!
మా స్నేహితుడు కోతికి కాస్త జబ్బు చేసింది. మూడు రోజులుగా తిండి కూడా తినటం లేదు. అందుకే మాకు చాలా దిగులుగా ఉంది. గుర్రం కూడా బాధపడుతూ మిత్రుడి బాధను చూస్తూ వదిలి మీతో రాలేకపోతున్నది "అని అసలు విషయం చెప్పింది. అప్పుడు మహా రాజు రఘు వర్మ"అయ్యో ఎంత పని అయింది.
మీరేమీ బాధపడకండి. మీ మిత్రుడు కోతి చెప్పిన బాగు చేయించే బాధ్యత నాది. మా రాజ వైద్యులను నేను ఇప్పుడే వెళ్లి తీసుకు వస్తాను. అతనితో వైద్యం చేస్తే కోతి జబ్బు నయమవుతుంది. మీరు ఆనందంగా కబుర్లు చెప్పుకోవచ్చు ఆడుకోవచ్చు"అని గుర్రమును పిలిచారు. రాజు మాటలకు కప్ప,చిలక ,గుర్రం చాలా ఆనందించారు. వెంటనే గుర్రం రాజు గారి దగ్గరకు వచ్చింది. రాజుగారు గుర్రంపై రాజ్యానికి వెళ్లి , రాజ వైద్యున్ని తన వెంట తీసుకుని కొలను దగ్గరికి వచ్చారు. రాజ వైద్యుడు కోతిని పరిశీలించి, పరీక్షించి సమీపంలో గల మూలికలు, నాకు పసరుతో ముందును తయారుచేసి కోతితో తాగించారు. ఇలా మూడు రోజులు పాటు రాజుగారు శ్రద్ధ వహించి రాజ వైద్యునితో కోతికి వైద్యం చేయించారు. కోతి జబ్బు నయమైంది. రామచిలుక, గుర్రం, కప్ప మిత్రుడు కోతి యొక్క జబ్బు నయం అవడంతో చాలా సంతోషించారు. మహారాజు గారికి తమ కృతజ్ఞతలు తెలియజేసుకున్నాయి. మహారాజు రఘువర్మ వాటి మంచి మనసులను మెచ్చుకొ ని"మీ స్నేహమే మీకు రక్ష . మీరు మిత్రుడు పట్ల చూపిన బాధ్యత వెలలేనిది"అని అభినందించారు.

మొర్రి గోపి, కవిటి, శ్రీకాకుళం జిల్లా, 8897882202

## నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బిజెపి దర్నా



**జనగామ జూలై 24 (ప్రజామంటలు)**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ పార్టీ నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఎన్నికల్లో ఓట్లు దండుకొని ఎన్నికల అనంతరం నిరుపేదలను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జ్ కె పాపారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. విఎల్ఎన్ రెడ్డి, సరికొండ విద్యాసాగర్ రెడ్డి, పిడుగుల రమేష్, లేగ రామ్మోహన్ రెడ్డి, మాదాసి వెంకటేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, కర్ర శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బెజడు బీరప్ప, దుబ్బ రాజశేఖర్, దొంగరి మహేందర్, కొంతం శ్రీనివాస్, యుగంధర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్లు బల్ల శ్రీనివాస్, అంజిరెడ్డి, సుంకరనేని కోటేశ్వర్, గుజ్జుల నారాయణ, మైపాల్, భాష తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పుట్టినరోజు కేక్ కట్ చేసి, మొక్కలు నాటిన మెట్ పల్లి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**మెట్ పల్లి జూలై 24 (ప్రజామంటలు)**
మెట్ పల్లి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఐటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మెట్ పల్లి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు అభివృద్ధి పథకాలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని అన్ని స్కూల్లో అభివృద్ధి పనులు సంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో కోట్ల నియోజకవర్గంలో అత్యధిక పింఛన్లు మంజూరు అయ్యాయని అలాగే వికలాంగుల పింఛన్ మరో వెయ్యి పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మార్గం గంగాధర్, మండల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దహనసంస్కార ఖర్చులకు రూ. 5,000 సహాయం అందించిన మంజులరెడ్డి





**చిగురుమామిడి జూలై 24 (ప్రజామంటలు):**
హుస్నాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ గోదాంగడ్డలో నిరుపేద కుటుంబానికి చెందిన అరె అనసూర్య గారు అనారోగ్యం సమస్యతో భాధపడుతూ సోమవారం మరణించగా, దహనసంస్కార ఖర్చులకి ఇబ్బంది పడుతున్న విషయం కాలనీ వాసులు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి కి తెలపగా వెంటనే స్పందించారు. అరె అనసూర్య భౌతికయానికి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకి దహన సంస్కార ఖర్చులకి 5,000/- వేల రూపాయలు అందించారు. ఆపద సమయంలో సహాయం ఆడిగిన వెంటనే స్పందించి సహాయం అందించిన మంజులరెడ్డి కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.. వీరి వెంట పోలవేణి శ్రీధర్, మణిదీప్, రాజు, వినయ్, శివ, బన్నీ మంజులక్క తదితరులున్నారు.

## ఉచిత నోట్ పుస్తకాల పంపిణి చేసిన ఆదర్శ మోటార్స్






**కోరుట్ల టౌన్ జూలై 24 (ప్రజామంటలు):**
కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆదర్శ మోటార్స్ వారి సౌజన్యంతో 120 మంది విద్యార్థినులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్బంగా ఆదర్శ గ్రూప్ అధినేత బూరుగు సత్యనారాయణ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ పుస్తకాలు అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పడాల నారాయణ గౌడ్, తాటికొండ ప్రవీణ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గొట్టే భూపతీ, ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావునగర్ లో రేణుక ఎల్లమ్మ బోనాల జాతర ఫలహారం బండి ఊరేగింపు...





**సికింద్రాబాద్ జూలై 24 (ప్రజామంటలు)**
పద్మారావునగర్ లోని శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల జాతర, పలహారం బండి ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి, వందలాది మంది భక్తులు ఈసందర్బంగా అమ్మవార్లను దర్శించుకొని, పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నుంచి బయలు దేరిన ఫలహారం బండి ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. పోతరాజులు, శివసత్తుల నృత్యాలు, విచిత్ర వేషాదారణ, అందంగా తీర్చిదిద్దిన అమ్మవార్ల ఉత్సవ విగ్రహం కొలువైన పలహార బండి ఆకర్శణగా నిలిచాయి. డప్పు చప్పుళ్ళు, డీజే పాటలతో ఊరేగింపు హుషారుగా సాగింది. సికింద్రాబాద్ పార్లమెంటరీ బీ.ఆర్.ఎస్ ఇంచార్జ్ తలసాని సాయి కిరణ్ యాదవ్, పద్మారావునగర్ పార్టీ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ నిర్వాహకులు ఎం. సాయిరామ్ చారి, హరిచారి, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు వడ్డెర యువజన సంక్షేమ సంఘం వినతి పత్రం



**మెట్ పల్లి జూలై 23 (ప్రజామంటలు):**
మెట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ గ్రామ ఓభన్న వడ్డెర యువజన సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కు వినతి పత్రం అందించారు. మల్లాపూర్ గ్రామ ఓభన్న వడ్డెర కులస్తుల సంఘ భవన కమ్యూనిటీ హాల్ కోసం 10 లక్షల రూపాయలు ఎమ్మెల్యే నిధుల నుండి ఇవ్వాలని వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే ని శాలువతో సంఘ అధ్యక్ష సభ్యులు సంఘం తరఫున సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఓభన్న వడ్డెర యువజన సంక్షేమ సంఘం కు తప్పకుండా 10 లక్షల రూపాయలు ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేస్తానని వచ్చిన సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ అధ్యక్షులు గండికోట రాజేందర్, ఉపాధ్యక్షులు శ్రీను, అల్లిపు నరేష్, శివరాత్రి శివాజీ, నవీన్, గంగ నరసయ్య, శ్రావణ్, మహేష్, లక్ష్మణ్, రాజయ్య, రాధా, నర్సమ్మ, శాలమ్మ, తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## నాసిరకంగా కల్వర్టు నిర్మాణం పనులు!

చేర్యాల, : పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణా లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా చేర్యాల మండలం తాడూరు గ్రామశివారులోని కాజ్వే కల్వర్టు నాలుగు నెలలు కూడా నిలువకుండాపోయింది. పనులు నాసిరకంగా చేపట్టడంతో ప్యారాఫీట్ రెయిలింగ్ పగుళ్లుపట్టింది. సీసీస్లాబ్పై కంకర తేలింది. కల్వర్టు నిర్మాణం అనంతరం పక్క నుంచి వేసిన బైపాసను క్లియర్ చేయకపోవడంతో ఇటీవల కురిసిన వ ర్షానికి వరదనీరు రైతు పొలాల్లో నిల్వడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై చుట్టుపక్కల రైతులు పంచాయతీరాజ్శాఖ ఏఈకి ఎన్నిసార్లు తెలిపినా పట్టించుకోలేదు. డీఈ శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేయడంతో నీటి మళ్లింపుకు మట్టిని తొలగించాలని సూచించారు. దీంతో మట్టిని తొలగిస్తుండగా, అప్పటికే బాగా పగుళ్లుపట్టిన ప్యారాఫీట్ రెయిలింగ్ వాల్కూలిపోయిందని స్థానికులు తెలిపారు. ఈవిషయమై పీఆర్ ఏఈ శివకు ఫోన్చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో డీఈ శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా కోతకు గురైన ప్యారాఫీట్ వాల్ను తొలగించి సరిచేయించిన తర్వాత కాంట్రాక్టర్కు బిల్లు చెల్లిస్తామని పేర్కొన్నారు.

# అన్నదాత అభ్యున్నతికి కృషి

### - ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి
### - మక్క కొనుగోలు కేంద్రాల ప్రారంభం



భైంసా : అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. మండలంలోని మాటేగాంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ రాజేశ్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతుల శ్రేయస్సును ఆలోచించే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మండలంలోని మహాగాంలో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహావిష్కరణకు రావాలని భీంయూత్ సభ్యులు కోరారు. ఈ నెల 5న విగ్రహావిష్కరణ ఉంటుందని తెలిపారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ రాజేశ్ బాబు, వైస్ చైర్మన్ జేకే పటేల్, డైరెక్టర్లను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం వారు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, లింగా సర్పంచ్ దుప్పె గణేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ చాకేటి లస్మన్న, వైస్ చైర్మన్ సాయినాథ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, భూమేశ్, మధుకర్ రెడ్డి, సోలంకి భీంరావు, ముత్యం రెడ్డి, రాంకుమార్, రౌతు రెడ్డి ఉన్నారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్రెడ్డి అన్నారు. కుభీర్ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్క్ఫెడ్ సహకారంతో స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మార్క్ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్తో కలిసి ప్రారంభించారు. మక్కలు పండించిన రైతులకు మద్దతు ధర దక్కడం లేదని, దళారులు తక్కువ ధరకు కొంటున్నారని మంత్రి అల్లోల సహకారంతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. వెంటనే మక్కల కొనుగోళ్లను చేపట్టాలని సీఎం కేసీఆర్ వ్యవసాయ మంత్రికి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే విఠల్రెడ్డి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హనుమాన్దీక్షా స్వాములు, రైతులు, నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులతో వేర్వేరుగా పాలాభిషేకాలు చేశారు. మక్కలను కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చిన పలువురు రైతులను ఎమ్మెల్యే సత్కరిం చారు.



జాతీయ మానవ హక్కుల కమిటీ జనగామ జిల్లా దేవరుప్పుల మండల అధ్యక్షులుగా మడికొండ కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కేమిడి చంద్ర శేఖర్ ను నియామకం. పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మిన్నలపురం జలందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసరపు కరుణాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చాడగొండ రమేష్ రెడ్డి, ఉదయ్.



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన డిసి ఆర్బి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డి. రాజా రెడ్డి.



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, ప్రజా ప్రతినిదులు, నాయకులు తదితరులున్నారు.



సీజనల్ వ్యాధులు రాకుండ జాగ్రత్తలపై అప్రమత్తం ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా చీటకోడూరు గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి గట్టగల్ల సంజీవ బానోత్ గణేష్ బృంధాలు కళా ప్రదర్శనలు. పాల్గొన్న సారధి కళాకారులు, పిన్నింటి రత్నం, సోమన్న, కేమిడి కనుకరాజు, పన్నీరు శ్రీనివాస్, బావండ్లపల్లి చిరంజీవి, బీజ్జురి చందు, పద్మ, మమత, చామంతి, రంజాన్ ఖీ.

## అక్కన్నపేట్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**అక్కన్నపేట్ 24 జూలై (ప్రజామంటలు)**
తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని అక్కన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు పుల్లూరి శ్యామ్ మాట్లాడుతూ.... ఐటీ రంగాన్ని దేశంలోనే అత్యుత్తమ స్థానంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఇంచార్జి గద్దల రమేష్ తో పాటు బిఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షులు చిట్యాల సంపత్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు చుంచు రాకేష్, ప్రధాన కార్యదర్శి ఒద్దిరాల అజయ్, సోషల్ మీడియా కన్వీనర్ మిట్టపెల్లి రాజు, ఎస్సి సెల్ అధ్యక్షులు యాస శ్రీనివాస్,మల్లంపల్లి ఎంపిటిసి వేముల శ్రీనివాస్, మల్లంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, గిరిమల్ల అఖిల్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుల్ల అరెస్ట్

**మల్లాపూర్ జులై 23 (ప్రజామంటలు)**
వేంపల్లి గ్రామ శివారులో గల నారాయణ పౌల్ట్రీ ఫారం నందు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా మల్లాపూర్ పోలీసు వెళ్లి తనిఖీ చేయగా అందులో ఐదుగురు వ్యక్తుల సంద నారాయణ, పుప్పాల అనిల్, భూపెల్లి అంజయ్య, నానం శంకర్, నిమ్మల అనంత రెడ్డి పేకాట ఆడుతూ పట్టుపడ్డారు. వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు 6280 రూపాయలు పేక ముక్కలు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడమైనది అని ఎస్సై నవీన్ తెలిపారు.

# బాల్య వివాహాలను రూపుమాపాలి



కామారెడ్డి : బాల్య వివాహాలను రూపుమాపాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బాలరక్ష భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అనాళ పిల్లల వివరాలను అంగన్‌వాడీ కార్యకర్తలు సేకరించాలని తెలిపారు. అనాథ పిల్లలకు ధ్రువీకరణ పత్రం వచ్చిందా లేదా తెలుసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో అనాథ పిల్లల కోసం సీట్లు ఉంటాయని తెలిపారు. అనాథ పిల్లలు వసతి గృహాల్లో ఉండి ఉన్నత విద్యను పూర్తిచేసే విధంగా అధికారులు చూడాలని తెలిపారు. ఎవరైన పిల్లలను భిక్షాటన చేయిస్తే వారిని పట్టుకుని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పదో తరగతి పూర్తి చేసిన అనాథ బాలికలు, పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అనాథ బాలికలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ పొదుపుపై వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌ను ఆదా చేయుటకు వినియోగదారులు పాటించాల్సిన సూచనలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్‌సీ రమేష్‌బాబు, డీఈ సాలియా నాయక్, వెంకట రంగయ్య, ఏడీఈలు జవహర్ నాయక్, మల్లేష్, ఏఈ ప్రభాకర్, ధర్మారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ఖానాపూర్, మే 2 : మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, లలితాపరమేశ్వరి దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మొదటిరోజు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అమ్మవారికి, అయ్యప్ప స్వామికి నిత్యపూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ప్రత్యేకపూజలు సా యంత్రం ఉత్సవమూర్తుల ఊరేగింపుతో ముగిశాయి. మహిళలచే కుంకు మార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారంతో వార్షికో త్సవ వేడుకలు ముగియనున్నాయి. చివరిరోజు మధ్యాహ్నం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఆలయ ఆవరణలో చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో



మహాపడిపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వా హకులు కొత్తపల్లి సురేష్, ఏ.రాజన్న, అశోక్‌కుమార్‌లు తెలిపారు. ఆల యానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇక్కట్లు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పనుల లక్ష్యాలను అధిగమించాలి



వికారాబాద్ : అభివృద్ధి పనుల్లో అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను అధిగమించాలని జిల్లా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.అభివృద్ధి కార్యక్రమాలు, గొర్రెల పంపిణీ, మన ఊరు-మన బడి, తాగునీటి సరఫరా తదితర అంశాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎంపీవోలు, ఏపీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో చేపట్టిన పంచాయతీ భవన నిర్మాణాలు, మన ఊరు-మనబడి కింద చేస్తున్న పనులు, సీడీపీ, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజోపయోగ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు. పంచాయతీల్లో ట్రాక్టర్ల ఈఎంఐలు పెండింగ్‌లో ఉన్నాయని చెబుతూ.. ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిధులు పంచా య తీల ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. వెంటనే పంచాయతీలు పెండి ంగ్ ఈఎంఐలను చెల్లించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డులకు జిల్లా నుంచి 169 గ్రామాల ప్రతిపాదనలు పంపామని, పంచాయతీల్లో చేపట్టాల్సిన పనులేమైనా ఉంటే వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. పారిశుధ్య, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, మురుగు కాలువలు వంటి పనులను మే 15 లోపు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే నల్లాలకు తప్పనిసరిగా ఫ్లో కంట్రోల్ వాల్వ్‌లు బిగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేసేందుకు కూలీల సంఖ్యను సంఖ్యలో పెంచి చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీకి డాక్యుమెంటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. లబ్ధిరుల వాటా(మార్జిన్ మనీ)ను పెంచేలా దృష్టి సారించాలని ఆదేశించారు. వికారాబాద్ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు పాఠశాలల యాజమాన్యాలు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ 2023-24 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి డే స్కాలర్, ఐదో తరగతి రెసిడెన్షియల్‌కు ఎస్సీ విద్యార్థినీవిద్యార్థులను చేర్చుకునేందుకు ఆసక్తి గల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# ఉపాధిహామీకి దూరం దూరం..



సిద్దిపేట : ఉపాధిహామీ పనులకు క్రమంగా ఆదరణ తగ్గుతున్నది. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం పనులకు వెళ్లే కూలీల సంఖ్య పూర్తిగా తగ్గింది. ఒకప్పుడు కూలీలు పూర్తిస్థాయిలో హాజరై పనిదినాలను పూర్తిచేసుకునేవారు. ఇప్పుడు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 30శాతం కూడా ఉపాధి కూలీలు పనికి వెళ్లడం లేదంటే అతిశయోక్తి కాదు. ఉపాధి హామీ పని ఇంతకుముందు స్టేట్ కమాండింగ్ కంట్రోల్‌లో ఉండేది ఇప్పుడు "ఎన్ఐసీ"కి వెళ్లడంతో కొత్తరూల్స్ వచ్చాయి. దీంతో చాలామంది కూలీలు ఆసక్తి చూపడం లేదు.సిద్దిపేట జిల్లాలో 2,10, 849 జాబ్ కార్డులున్నాయి. జాబ్‌కార్డులో నమోదైన కూలీల సంఖ్య 4,39,396. ఇందులో కూలీకి వెళ్లే వారి సంఖ్య 2.10లక్షలు. గతేడాది ఏప్రిల్‌లో 62వేల మంది కూలీలు పనులకు వెళ్తే ఈ ఏడాది కేవలం 30వేల మంది మాత్రమే పనిచేశారు. సగటున కేవలం 15 నుంచి 20 శాతం మంది మాత్రమే ఉపాధి పనికి వెళ్తున్నారు. 100 రోజుల పనిదినాల సంఖ్య ఉన్నప్పటికీ కొంత మంది కూలీలు ఇ ప్పటికీ కొత్త పనులను ప్రారంభించలేదు. గతంలో ఉపాధిహామీ కూలీలు గ్రూపుగా ఏర్పడి తమకు కేటాయించిన పనిని గంట రెండు గంటల్లో పూర్తిచేసుకుని వచ్చి మరో పనికి వెళ్లేవారు. కానీ ప్రస్తుతం ఫొటో క్యాప్చర్ విధానం వల్ల సగటున కూలీ ఉపాధిహామీ పని వద్ద నాలుగు గంటలు వేచి ఉండాల్సిందే. ఉదయం పనికి వెళ్లగానే ఫొటో క్యాప్చర్ చేసుకుంటే, మళ్లీ నాలుగు గంటల తర్వాత ఫొటో క్యాప్చర్ చేసుకోవాలి. నాలుగు గంటలు అక్కడే ఉండలేక కూలీలు పని అంటేనే ఆసక్తి చూపడం లేదు. గతంలో కంటే కూలి కూడా చాలా తక్కువగా రావడం కూడా ఒక కారణం. ఒకప్పుడు 272 రూపాయలు చెల్లించేవారు. ఇప్పుడు రూ.178 మాత్రమే ఇస్తున్నారు. ఇక ఉపాధిహామీ స్టేట్ గవర్నమెంట్ కంట్రోల్‌లో ఉన్నప్పుడు మార్చిలో రూ.25, ఏప్రిల్, మే నెలలో రూ.30 కూలి అదనంగా జమయ్యేది. కానీ ప్రస్తుతానికి అందడం లేదు. వేసవిలో అదనపు కూలి పడకపోవడం, తాగునీరు, గడ్డపార, ఇతర సౌకర్యాలు లేకపోవడంతో ఆసక్తి చూపడం లేదు. కూలీలను అధిక సంఖ్యలో పనికి తీసుకురావాలన్న అధికారుల ప్రయత్నాలు కొత్తరూల్స్ ముందు పనిచేయడం లేదు. గతంలో ఉపాధి పనికి వెళ్తే గంటో, రెండు గంటలో పనిచేసుకుని వచ్చేవాళ్లం. కూలి కూడా సకాలంలో అందేవి. కానీ ఇప్పుడు నాలుగు గంటలు పనిచేయాలంటున్నరు. ఇంత చేసినా రూ.200 పడడం లేదు. ఆ నాలుగు గంటల సమయంలో బయట కూలికి వెళ్తే రూ.300 వస్తాయి. కొత్తగా రూల్స్ తీసుకొచ్చి ఉపాధిహామీ పనిని కష్టం చేశారు.

# మెదక్ జిల్లాకేంద్రంలో కనిపించని ఫుట్‌పాత్‌లు

మెదక్ : జిల్లాకేంద్రం ఏర్పడ్డాక రోడ్డు విస్తరణ కోసం కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. తదుపరి 100 ఫీట్లమేర రోడ్డును విస్తరిస్తూ పనులను సైతం పూర్తి చేశారు. మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసుకొని మున్సిపల్ ఆధ్వర్యంలో చెట్లను సైతం నాటించి పచ్చదనానికి ప్రాధాన్యతినిచ్చారు. వీటితో పాటు రోడ్డుకు రెండు వైపులా ప్రధాన మురికి కాలువ నిర్మించి పైకప్పును వేయడం జరిగింది. దీనిపై టైల్స్ వేసి పాదాచారులకు ఫుట్‌పాత్ ఏర్పాటు చేసేందుకు రూ. రెండు కోట్లను కేటాయించారు. మెదక్ జిల్లాకేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేస్తున్న ఫుట్‌పాత్ యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నది. వారం క్రితం రూ. 2 కోట్లతో ప్రధాన రహదారి పక్కన ఫుట్‌పాత్ నిర్మాణ పనులు ప్రారంభించారు. గాంధీనగర్ నుంచి ప్రారంభించిన నిర్మాణ పనులు ఓవైపు కొనసాగుతుండగానే.. పూర్తయిన చోట ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్నారు. మార్కెట్ కమిటీ కమాన్, పాతబస్టాండ్, మున్సిపల్ ఆఫీస్ ఎదుట, ఎంజీరోడ్డు,



రాందాసచౌరస్తా, రామాలయం రోడ్డు, న్యూబస్టాండ్‌లకు వెళ్లే మార్గంలో ఫుట్‌పాత్ ఆక్రమణకుగురైంది. దుకాణాదారులు, చిరువ్యాపారులు సామగ్రిని ఫుట్‌పాతపైనే పెడుతున్నారు. కొన్నిచోట్ల ఫుట్‌పాత్‌పైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. జిల్లాకేంద్రంలో వ్యాపార సముదాయాల వద్ద పార్కింగ్ సౌకర్యం ఎక్కడా కనిపించడం లేదు. రోడ్డు ఎత్తు తక్కువగా ఉన్నచోట ఏకంగా ఫుట్‌పాత్‌పైనే పార్కింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకూ సన్నబియ్యం



పెద్దపల్లి :ఇక నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సన్న బియ్యంతో వండిన భోజనాలు పెట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫైల్‌పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సంతకం కూడా చేశారు. వచ్చేనెల నుంచి అమలు చేసే అవకాశాలున్నాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే వారి సంఖ్య మరింత పెరగనున్నది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ఆయా కేంద్రాల్లో నమోదై ఉన్నటువంటి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు మధ్యాహ్నం పూట పోషకాలతో కూడుకున్న భోజనాన్ని అందిస్తున్నారు. భోజనంలో ప్రతిరోజు ఉడకబెట్టిన కోడిగుడ్డును అందిస్తున్నారు. అలాగే గ్లాస్ పాలను కూడా సరఫరా చేస్తున్నారు. మెనూ ప్రకారం పోషకాలు కలిగిన ఆకు కూరలు, పప్పు దినుసులు, ఇతర కూరగాయలతో వండిన భోజనాలను పెడుతుంటారు. జిల్లాలో 701 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు 5 మినీఅంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో 4,322 మంది గర్భిణులు, 4,481 మంది బాలింతలు, 3787 మంది 7 నెలల నుంచి ఏడాదిలోపు పిల్లలు, 15,110 మంది ఏడాది నుంచి మూడేళ్ల వరకు గల పిల్లలు, 8,891 మంది 3 నుంచి 6 ఏళ్ల వయస గల పిల్లలు ఉన్నారు. మొత్తం 36,591 మంది ఉన్నారు. వీరికి మధ్యాహ్నం భోజనం పెట్టేందుకు గాను ప్రభుత్వం ప్రతి నెలా 342 క్వింటాళ్ల బియ్యం కేటాయిస్తున్నది. ఈ కేంద్రాల్లో ఆరు మాసాల క్రితం వరకు దొడ్డు బియ్యంతో వంటిన భోజనాన్ని అందించారు. ఆ తర్వాత పోషకాలు కలిసిన ఫోర్టిఫైడ్ రైస్‌ను సరఫరా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 2015 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, ఎస్సీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలకు దొడ్డు బియ్యంకు బదులు సన్న బియ్యం సరఫరా చేస్తున్నది. అప్పటినుంచే అంగన్‌వాడీ కేంద్రాలకు దొడ్డు బియ్యంకు బదులు సన్న బియ్యం సరఫరా చేయాలనే డిమాండ్ ఉంది. అంగ్‌వాడీ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా బియ్యం సరఫరా అవుతున్నాయి. అధిక పోషకాలు ఉన్నాయనే కారణంగా ఇన్నాళ్లు దొడ్డు బియ్యంను సరఫరా చేశారు. ఆ తర్వాత ఫోర్టిఫైడ్ రైస్‌ను అందజేస్తున్నారు. అయితే ఈ బియ్యంతో వండిన భోజనాలను తినేందుకు గర్భిణులు, బాలింతలు కేంద్రాలకు రావడం లేదని గమనించిన ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేయాలని నిర్ణయం తీసుకున్నది. రెండు రోజుల క్రితం ఏప్రిల్ 30న హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన కొత్త సచివాలయం ప్రారంభించిన అనంతరం తమ కార్యాలయాల్లో కొలువుదీరిన మంత్రులు పలు ఫైళ్లపై సంతకాలు చేశారు. అందులో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేసే ఫైలుపై సంతకం చేయడం గమనార్హం. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇకనుంచి సన్న బియ్యంతోనే భోజనాలు వండించనున్నారు. వచ్చేనెల నుంచే దీనిని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వచ్చే నెలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సన్న బియ్యం కేంద్రాలకు కేటాయించనున్నది. సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల జిల్లాలో ప్రభుత్వంపై నెలకు 7 లక్షల రూపాయల వరకు అదనపు భారం పడనున్నట్లు అంచనా వేస్తున్నారు. సన్న బియ్యం సరఫరా చేసేందుకు నిర్ణయం తీసుకోవడం వల్ల అంగన్‌వాడీ కేంద్రాలకు మరింత ప్రాధాన్యం పెరిగే అవకాశాలున్నాయి. గర్భిణులు, బాలింతలు, పిల్లల సంఖ్య పెరగనున్నది. సన్న బియ్యం సరఫరా చేయాలని తీసుకున్న నిర్ణయం వల్ల హర్షం వ్యక్తం అవుతున్నది.

# వాన ముంచుతున్నా వడ్లు కొనరా?



మెదక్, : యాసంగి సీజన్ ఈ ఏడాది రైతుకు కలిసి రావడం లేదు. ఒకవైపు వర్షం తరుముతుంటే మరోవైపు కొనుగోలు కేంద్రాలు తెరుచుకోక వడ్లన్నీ నీటి పాలవుతున్నాయి. ధాన్యం కొనుగోళ్లపై ప్రణాళిక బద్ధంగా వ్యవహ రిస్తున్నామని అధికారులు చెప్తున్నా కేంద్రాల ఏర్పాటు చేయడంలోనే మీనమేషాలు లెక్కిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 411 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినా ఇప్పటి వరకు 290 సెంటర్లు మాత్రమే ప్రారంభించారు. ఈ కేంద్రాల్లోనూ కొనుగోళ్లు చేపట్టకపోవడంతో వడ్లు కల్లాల్లోనే మొలకలు వస్తున్నాయి. ఇప్పటికే ఆరబెట్టి తెచ్చిన ధాన్యం తడిసిపోవడంతో మళ్లీమళ్లీ ఆరబెట్టాల్సి వస్తున్నదని రైతులు వాపోతున్నారు. వడగళ్ల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని అధికారులు రైతులకు ధైర్యం చెప్తున్నా.. 17 శాతానికి మించి తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. జిల్లావ్యాప్తంగా యాసంగిలో 4.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం సేకరణకు 411 కేంద్రాలను ప్రారంభించాలని అధికారులు ప్రణాళిక రూపొందించుకున్నారు. సోమవారం వరకు 290 కేంద్రాలను మాత్రమే ప్రారంభించారు. ఇందులో 3,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇంకా 121 కేంద్రాలు ఇంకా ప్రారంభించాల్సి ఉంది. మెదక్ మార్కెట్ యార్డులో ప్యాక్స్ ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే రైతుల నుంచి ఒక్క గింజ కూడా సేకరించలేదు. ఈ కేంద్రానికి నెల రోజుల నుంచి రైతులు ధాన్యాన్ని తీసుకొస్తున్నారు. సుమారు 70 మంది రైతుల వరకు ధాన్యంతో నిరీక్షిస్తున్నారు. అకాల వర్షానికి ధాన్యం తడుస్తూనే ఉంది. కొందరు రైతులు ధాన్యం తడవకుండా కవర్లు కప్పుకుంటున్నారు. నిబంధనల మేరకు వడ్లు ఎండినా వర్షం కురిసి మళ్లీ తడిసిపోతున్నాయి. ధాన్యం కుప్పలు మొలకలొస్తున్నాయి. మెదక్‌లోని పిల్లికొట్టాల్ ప్రాంతంలో ఆదివారం నాడు కొనుగోలు కేంద్రాన్ని అధికారులు హడావుడిగా ప్రారంభించారు. సాయంత్రానికి ధాన్యాన్ని సేకరించి గోనె సంచుల్లో నింపారు. లారీలు రాకపోవడంతో గోదాంకు తరలించలేదు. సోమవారం మధ్యాహ్నానికి కూడా ఆరుబయట ధాన్యం సంచులు అలాగే ఉండిపోయాయి. వర్షానికి తడవడంతో సుమారు 50 మంది రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు.

# నిధులున్నా.. రోడ్ల విస్తరణ పనులపై నిర్లక్ష్యం..!

నారాయణరావుపేట : గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం నారాయణరావుపేట మండలం గోపులాపూర్‌లో రోడ్డు విస్తరణకు నిధులు కేటాయించినా.. పనుల్లో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఏడేళ్ల క్రితమే మంత్రి హరీశ్‌రావు నిధులు మంజూరు చేయించినా గ్రామంలోని ప్రజాప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. రోడ్డు విస్తరణలో సుమారు 22 ఇళ్లు పాక్షికంగా, పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉన్నది. రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నా ఇళ్లు పోయే బాధితులకు సరైన భరోసా ఇచ్చేందుకు గ్రామ ప్రజాప్రతినిధులు ముందుకురాకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. రోడ్డు విస్తరణ పనులకు రూ.80 లక్షల నిధులు మంజూరై ఉన్నాయి. కాంట్రాక్టర్ అగ్రిమెంట్ గడువు కూడా రెండుసార్లు ముగిసింది. జక్కాపూర్ నుంచి నారాయణరావుపేట మండల కేంద్రం మీదుగా వెళ్లే వాహనాలకు గోపులాపూర్‌లో రోడ్డు విస్తరణ చేయకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంవత్సరం గడువున్నా గోపులాపూర్‌లో ఓట్ల అంచనాలు ఇప్పటికే మొదలయ్యాయి. గ్రామంలో చేపట్టాల్సిన రోడ్డు విస్తరణ పనుల్లో ముందుకొచ్చే నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు చిలిపోయే ప్రమాదం లేకపోలేదనే అంచనాలతో పనులకు ముందుకు రావడం



లేదనే ఆరోపణలు లేకపోలేదు. వెంటనే ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని గ్రామస్థులు కోరుతున్నారు. రోడ్డు విస్తరణలో సుమారు 22 ఇళ్లు కోల్పోతున్నారు. బాధితులు, గ్రామస్థులు సహకరిస్తే రోడ్డు విస్తరణ పనులు చేపడుతాం. రోడ్డు విస్తరణకు నిధులు ఉన్నాయి. ఇప్పటికే రెండుసార్లు విస్తరణ పనులకు కాంట్రాక్టర్‌తో అగ్రిమెంట్ గడువు ముగిసింది. రోడ్డు విస్తరణ గురించి బాధితులతో భరోసా కల్పిస్తున్నాం. గ్రామంలో పండుగ ఉన్నందున పనులు చేపట్టలేదు. నెల రోజుల వ్యవధిలో మంత్రి సహకారంతో రోడ్డు పనులు పూర్తిచేసి గ్రామాబివృద్ధికి కృషిచేస్తాం.

## పంచాయతీ కార్యదర్శులకు

# ఉద్యోగ భద్రత కల్పించాలి

నల్లగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పిం చాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ ప్రాంతంలో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మద్దతు తెలిపారు. మద్దిరాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్నజూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీపీఎం జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, పులుసు సత్యం మద్దతు తెలి పారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్‌లు చిలువేరు భవానీలింగరాజు, వెలుగు వెంకన్న, దామెర్ల వెంకన్న, బొబ్బిలి నర్సమ్మ పండ్లు పంపిణీ చేశారు. అర్వపల్లిలోని మండల పరిషత కార్యాలయం ఎదుట జూని యర్ పంచాయతీ కార్యదర్శులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నవీనరెడ్డి, నెహ్రూనాయక్, రవీందర్‌రెడి పాల్గొన్నారు. ఆత్మకూర్‌లో



నిర్వహించిన సమ్మెలో అనూష, లింగయ్య, హరి కృష్ణ, రవీందర్, రఘరెడ్డి, ఉపేందర్, జరీనా బేగం, పాల్గొన్నారు. -మేళ్లచెర్వులో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు డీవై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన సంఘీభావం తెలిపారు. -పంచాయతీ కార్యదర్శుల శాంతియుత సమ్మెకు సర్పంచ పోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, చనుపల్లి సర్పంచ గురవయ్య, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మాల వెంకటప్పయ్య మద్దతు పలికారు.

# పాలమూరు రిజర్వాయర్లు నిండేనా?



మహబూబ్‌నగర్ : పాలమూరుకు జీవనరేఖగా భావించే పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మరోసారి రాజకీయాస్త్రంగా మారింది. తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రధానాంశంగా పని చేసిన ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే అధికార, ప్రతిపక్షాల నడుమ మాటల యుద్ధం సాగుతోంది. భూ నిర్వాసితుల సమస్యలు, పునరావాస గ్రామాల ఏర్పాటు ఎక్కడివక్కడే ఉండడం పనులకు ప్రధాన ఆటంకంగా నిలుస్తున్నాయి. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వం 60 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పగా, క్షేత్రస్థాయిలో మాత్రం 50 శాతానికి మించని పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే జులై నెలాఖరుకు ప్రభుత్వం ఆశిస్తోన్న ప్రకారం నాలుగు రిజర్వాయర్లను నీటితో నింపడం ఏమేరకు సాధ్యమవుతుందో వేచి చూడాలని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పాలమూరు ప్రాజె క్టులో భాగంగా కృష్ణానది నుంచి నీటిని సేకరించే నార్లాపూర్ వద్ద రిజర్వాయర్ పనులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. కుడికిళ్ల సమీపంలో ప్రధాన కట్ట పనులు కొనసాగుతున్నాయి. రిజర్వాయర్ ప్రధాన కట్టకు రివిట్‌మెంట్ పనులు కూడా పూర్తికాలేదు. ఇక్కడే ఇన్‌టెక్ వెల్, హెడ్ రెగ్యులరేటర్ పనులు 50 శాతం కూడా దాటలేదు. పంపుహౌస్‌లో అయిదు పంపులు, మోటర్లకు గాను కనీసం రెండింటినైనా తక్షణం పూర్తి చేయాలని ఆరు నెలల క్రితం సమీక్షలో సీఎం కేసీఆర్ సూచించడంతో.. ప్రస్తుతం ఈ రెండు పంపుల పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులు సైతం ఇంకా 30 శాతం వరకు పెండింగ్‌లోనే ఉన్నట్లు సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. సీఎం తాజా ఆదేశాల మేరకు ఈ పంప్‌హౌజ్‌ల పనులు జూలై ఆఖరుకు పూర్తి చేయాలంటే అధికార యంత్రాంగం రేయింబవళ్లు శ్రమించాల్సి ఉంటుంది. మరోవైపు సబ్‌స్టేషన్ నిర్మాణానికి సైతం ఆటంకాలు ఎదురవుతున్నాయి. బిల్లులు పెండింగ్ ఉండడంతో కాంట్రాక్టర్ పనుల్లో అలసత్వం వహిస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా రేవల్లి మండలం బండరావిపాకుల వద్ద 6.75 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నిర్మాణం దాదాపు పూర్తయింది. ప్రధాన కట్ట నిర్మాణంతోపాటు, రివిట్‌మెంట్ పనులు వందశాతం పూర్తయ్యాయి. వీటితో పాటు స్ట్రక్చర్ల నిర్మాణాలు కూడా చేపట్టారు. ఇక్కడ రిజర్వాయర్‌లో ముంపునకు లోనవుతున్న బండరావిపాకుల, కొంకలపల్లి నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ సెంటర్‌లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. పునరావాస, నిర్వాసితుల సమస్యలు కూడా పరిష్కారం కావడంతో ఇక్కడ ప్రభుత్వం ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు గ్రామాన్ని ఖాళీ చేసే పరిస్థితి కనిపిస్తోంది. తాజా సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈరిజర్వాయర్‌లో జూలై నెలాఖరులో నీరు నింపేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. పథకంలో కీలకంగా భావిస్తోన్న కరరివెన రిజర్వాయర్ వద్ద ఇంకా 25 శాతం మేర పనులు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ మూడు ప్యాకేజీల్లో.. ఒక ప్యాకేజీ పనులు పూర్తికాగా, ఇంకా రెండు ప్యాకేజీలకు సంబంధించి ఫినిషింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. వీటితో పాటు ఇతర మైనర్ పనులు, టన్నెల్ నుంచి రిజర్వాయర్‌లోకి నీరు వచ్చే కన్వేయర్ సిస్టమ్ పనులు, ఇక్కడి నుంచి ఉదండాపూర్‌కు వెళ్లే కాల్వ, టన్నెల్‌కు సంబంధించిన అనుసంధాన పనులు ఇంకా చేయాల్సి ఉంది. ఈ రిజర్వాయర్ వద్ద భూసేకరణకు సంబంధించిన ఎలాంటి పెండింగ్ లేదు. దాంతో ఇక్కడ యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగిస్తే జూలై నెలాఖరు వరకు రిజర్వాయర్‌ను వందశాతం అందుబాటులోకి తీసుకవచ్చే అవకాశం ఉందని ఇంజనీరింగ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలకు ట్యాబ్‌లు




మెదక్ : సర్కారు బడుల బలోపేతానికి ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకా రం చుట్టింది. పాఠశాలల సమస్త సమాచారాన్ని సమగ్రశిక్ష పోర్టల్‌లో పొందుపర్చేందుకు ట్యాబ్‌లను వినియోగించనున్నారు. గతంలో మొబైల్ ఫోన్ల ద్వారా ఈ సమాచారం ఆన్‌లైన్ చేయడం ఇబ్బందికరంగా మారడంతో ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం విద్యార్థుల హాజరు రిజిస్టర్లలో నమోదు చేస్తుండగా.. ఉపాధ్యాయుల హాజరు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తున్నారు. అయితే పాఠశాలల్లో విద్యార్థులు హాజరును కచ్చితంగా తెలుసుకునేందుకు ఫేస్‌రికగ్నిషన్(ముఖ గుర్తింపు) విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో దీనిని అమలు చేయాలని సర్కార్ భావిస్తున్నది. ఇందుకోసం 10–165 విద్యార్థులున్న బడులకు ఒక ట్యాబ్, విద్యార్థుల సంఖ్య 165 కంటే ఎక్కువ ఉంటే మరో ట్యాబ్‌ను అదనంగా ఇవ్వనున్నారు. త్వరలోనే హెచ్ఎంలకు ట్యాబ్‌లను అందజేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల హాజరులో వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానంతో నిత్యం ఫిజికల్ అటెండెన్స్ రిజిస్టర్‌లో చోటు చేసుకుంటున్నా.. అవకతవకలను నివారించడానికి ఉపాధ్యాయులు పాఠశాల తరగతి గది నుంచే విద్యార్థుల హాజరును ముఖ గుర్తింపులో నమోదు చేయాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడానికి ముందే టీచర్ల ఫొటోలను సెల్ఫీ ద్వారా తీసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేసి వారి ఐడీ నంబర్ పనిచేస్తున్న పాఠశాల, దాని యూడైస్ కోడ్ నెంబర్ తదితర వివరాలన్నింటినీ నమోదు చేయాలి. విద్యార్థుల ప్రవేశాలు, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, పాఠశాలలో మౌలిక వసతులు, ఫొటోలు, ఉపాధ్యాయుల నివేదికలు, విద్యార్థుల ఫొటోలను కూడా అప్‌లోడ్ చేస్తారు. చైల్డ్‌ఇన్ఫో సమాచారం ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్ చేస్తారు. యూజర్‌ఐడీ, లాగిన్ పాస్‌వర్డ్ రీసెట్ చేసే అవకాశం కల్పించనున్నారు. ట్యాబ్‌లు అందుబాటులోకి వస్తే ఉపాధ్యాయులకు సైతం ఇబ్బందులు దూరం కాను న్నాయి. పాఠశాల, విద్యార్థుల వివరాలను సమగ్రశిక్ష పోర్టల్‌లో సలువుగా పొందపర్చనున్నారు. సంగారెడ్డి జిల్లాకు 1,014 ట్యాబ్‌లు వచ్చా యి. ఇంకా 45 ట్యాబ్‌లు పాఠశాలలు తెరుచుకునే వరకు వచ్చేస్తాయని అధికారులు తెలిపారు. జిల్లాలో 862 ప్రాథమిక పాఠశాలలు, 197 ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. ఇంకా ఆయా పాఠశాలలకు ట్యాబ్‌లు చేర్చలేదు. హెచ్ఎం, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి ట్యాబ్‌లు అందజేయనున్నారు. పాఠశాలల పునప్రారంభం నాడు పంపిణీ చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. జిల్లాకు 727 ట్యాబ్‌లు వచ్చాయి. ఇకపై విద్యార్థుల హాజరు పకడ్బందీగా ఉండనుంది. వీటిని త్వరలో హెచ్ఎంలకు అందజేస్తాం. దీన్ని అమలుపై ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ ఇస్తాం. ఆ ట్యాబ్‌లో తరగతులవారీగా విద్యార్థుల ఫొటోలతోపాటు వివరాలను పొందుపరుస్తారు. మధ్యాహ్న భోజన లెక్కలు కూడా పక్కాగా ఉంటాయి. డిజిటల్ బోధనకు కూడా వీటిని ఉపయోగించుకోవచ్చు.

# వానకాలం సాగు ప్రణాళిక విడుదల



ఆదిలాబాద్, :ఆదిలాబాద్ జిల్లా వానకాలం సాగు ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికారులు విడుదల చేశారు. ఈ యేడాది 5.66 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నట్లు అంచనా వేశారు. అధికంగా పత్తి 3.57 లక్షల ఎకరాలు, సోయా 1.32 లక్షలు, కంది 66 వేల ఎకరాల్లో వేయనున్నట్లు వెల్లడించారు. విత్తనాలు అందుబాటులో ఉంచడమే కాకుండా.. 90 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని గుర్తించారు. ఈ మేరకు అధికారులు కొరత లేకుండా నిల్వలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. ఫలితంగా జిల్లాలో వ్యవసాయం పండుగలా మారింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఏటా పంటల సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. జిల్లాలో వానకాలంలో సాధారణ సాగు విస్తీర్ణం 5.26 లక్షల ఎకరాలు కాగా ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో రైతులు ఈ సీజన్‌లో 5.66 లక్షల ఎకరాలకు పెరిగింది. జిల్లాలో సాధారణం కంటే అదనంగా 40 వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ, పంటల కొనుగోళ్లు రైతులకు వరంగా మారాయి. సర్కారు అందిస్తున్న సాయంతో రైతులు వానకాలం, యాసంగి పంటలను సాగు చేస్తూ లాభాలు పొందుతున్నారు. జిల్లాలో వివిధ పంటల సాగుకు అనుకూలమైన నల్లరేగడి భూములు ఉండడంతో రైతులు ఎక్కువగా పత్తి, కంది, సోయాబిన్ పంటలను పండిస్తారు. ఈ ఏడాది ఈ పంటలకు మద్దతు ధర కంటే ఎక్కువ ధరలు లభించాయి. జిల్లాలో ఏటా వానకాలం సీజన్ జూన్‌లో ప్రారంభమై డిసెంబర్ వరకు కొనసాగుతుంది. గతేడాది వానకాలం సీజన్‌లో 5.66 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటలను సాగు చేయగా ఈ సంవత్సరం కూడా అంతే విస్తీర్ణంలో పంటలు సాగువుతాయని అధికారులు అంచనా వేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో కోతలు



పెద్దపల్లి : ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 'కోత'లు రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆయా కేంద్రాల ద్వారా రైతులు ప్రతి సీజన్‌లో దోపిడీకి గురవుతూనే ఉన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో పాటించాల్సిన నిబంధనలను కేంద్రాల నిర్వాహకులు పాటించకుండా రైస్‌మిల్లర్లతో కలిసి దోపిడీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో క్వింటాలు ధాన్యానికి 4 నుంచి 6 కిలోల వరకు తరుగు పేరిట కోతలు విధిస్తున్నారు. ఈ యాసంగిలో జిల్లాలో 1,99,451 ఎకరాల్లో రైతులు వరి పంటను పండించారు. తద్వారా 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ధాన్యాన్ని ఆరబోసిన తర్వాతనే కేంద్రాలకు తీసుకవెళుతున్నారు. గత రెండు రోజుల నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతున్నాయి. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అవసరాన్ని బట్టి ఇంకా అదనంగా ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు మద్దతు ధరలు దక్కే విధంగా ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తే, ఆయా కేంద్రాల నిర్వాహకులు ప్రతి సీజన్‌లో తరుగు పేరిట కోతలు విధిస్తూ రైతులను దోచుకుంటున్నారు. కేంద్రాల నిర్వాహకులు నిబంధనలను పాటించడం లేదనే విమర్శలున్నాయి. రైతులు వరి పంట కోసి మరోసారి శుభ్రంగా తూర్పార పట్టి ఆరబెట్టిన తర్వాత వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారులు

# వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గండీడ్/: వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. గండీడ్, వెన్నాచేడ్, మహమ్మదాబాద్, వెంకట్‌రెడ్డిపల్లి గ్రా మాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సౌకర్యంగా, అందుబాటుల ఉండేలా గ్రామంలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మద్దతు ధర రూ. 2060 ఏ గ్రేడ్, 2040 బీ గ్రేడ్‌ను పొందా లని తెలిపారు. సీఎం కేసార్ రాష్ట్రంలో నిరుపేదలను అన్ని విధాలా ఆదుకుంటూ వారికి పెద్ద దిక్కులా ఉన్నారని ఎంపీపీ బరిగెల సుదర్శన్ అన్నారు. మండలంలోని భైరంపల్లి, కంచనపల్లి, వల్లభురావుపల్లి గ్రామాలలో వరికొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోని లబ్ధిదారులకు జడ్పీటీసీ శశిరేఖబాలుతో కలిసి ఆయన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయసమితి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ కాడయ్య, ఎంపీటీసీ యశోద, సర్పంచులు మల్లమ్మబీరయ్య, అక్తర్‌బేగం, నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రీనివాస్ గుప్తా, రఫీక్, శివప్రసాద్, మణెమ్మ, జంగయ్య, ప్రతాప్‌రెడ్డి, నవీన్‌చారీ, రేణయ్య, శేఖర్‌రెడ్డి, వెంకటయ్య, బాలరాజు, చంద్రమౌళిగౌడ్, చెన్నయ్య, మల్లేష్, వినోద్‌కుమార్, డీటీ మాధవి, ఆర్ఐ రామాంజనేయులు ఉన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల రైతుబంధు అధ్యక్షుడు నర్సిములుగౌడ్ అన్నారు. మండలంలోని పోతుల మడుగు గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సిములుగౌడ్, జిల్లా మత్స్య సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ సత్యనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, తహసీల్దార్ చెన్నకిష్టన్న తదితరులు హాజరై ప్రారంభించారు. గ్రామ సర్పం చ్ కమలమ్మ, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, మాజీ ఎంపీటీసీ రమేష్ చందర్, నాయకులు బోల వెంట్రాములు, మేకానిక్ వెంకటయ్య, గంగాధర్, బోయిని కృష్ణయ్య, ఎల్లేష్, బగ్గి బాలరాజు, జగ?దీష్, దాసు, రైతులు శేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఏఈవో సురేష్‌కుమార్, మహిళా సమాఖ్య మహిళలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ది అభివృద్ధి మంత్రం

## ఆత్మీయ సమ్మేళనాల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్




ఉట్నూర్, : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఎలా అభివృద్ధి చేయాలోనన్న ఆలోచనలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటారని, ఆయనది అభివృద్ధి మంత్రమని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల ఆత్మీయ సమ్మేళనాల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ పేర్కొన్నారు. ఉట్నూర్‌లోని హెచ్‌కేజీఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే రేఖానాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని, అక్రమాన్ని కేసీఆర్ బయటపెడుతూ ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపట్టారన్నారు. ఫలితంగా రాష్ట్రం సాధించామని పేర్కొన్నారు. అలాంటి రాష్ట్రా న్ని అభివృద్ధి మంత్రంతో ముందుకు సాగుతున్నారని తెలిపా రు. ఇందులో భాగంగానే రైతులకు పెట్టుబడి సాయం వచ్చిందన్నారు. ఈ పథకం నేడు బీజేపీ దేశమంతా అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. దేశానికి ఆదర్శవంతమైన పథకాలు సృష్టించడంలో మేటి కేసీఆర్ అన్నారు. అందులో భాగంగా రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ కాకతీ య, మిషన్ భగీరథ లాంటి పథకాలు వచ్చాయని పేర్కొన్నా రు. దేశానికి గ్రా మాలే పట్టుగొమ్మలని నమ్మిన కేసీఆర్ ..పారిశుధ్య పనులు, డంప్ యార్డులు, శ్మశాన వాటికలు, చెరువుల్లో పూడికతీత, ఇంటింటికీ తాగునీరు, గ్రామాల్లో మొక్కల పెం పకం, త్రీఫేజ్ విద్యుత్ కనెక్షన్ లాంటివి అమలు చేస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు పల్లెల నుంచి పట్టణాలకు ప్రజలు పరుగులు పెడుతుండేవారని, నేడు తిరిగి పల్లెలకు చేరుతున్నారని చెప్పారు. రైతుబంధు పథకం ద్వారా రైతులు అప్పులు చేసే ప నిలేకుండా పోయిందన్నారు. భూముల ధరలు చాలా పెరిగాయన్నారు. వృద్ధులు, వికలాంగులు, బీడీ కార్మికులకు ఆసరా అందిస్తూ వారి జీవన ప్రమాణాలు పెంచారన్నారు. రాష్ట్రంలో ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి విద్య, వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధికి కేంద్రం అవార్డులు ఇవ్వాల్సి వస్తున్నదని, దేశంలో గ్రామ పంచాయతీలకు అవార్డులు ఇస్తే తెలంగాణ రాష్ట్రానికే ఎక్కువ దక్కడం మన పనితనానికి నిదర్శనమన్నారు. గ్రామగ్రామాన బీఆర్ఎస్‌కు దళం.. బలం కార్యకర్తలేనని పేర్కొన్నారు. కార్యకర్తలు ఎమ్మె ల్యే ఆధ్వర్యంలో తెలంగాణ పథకాలతో కరపత్రాలు ముద్రించి ఇంటింటికీ అందజేయాలని తెలిపారు. మన పథకాలు తీసుకోని ఇల్లు లేదన్నారు. కార్యకర్తలు సమానత్వంతో ముందుకెళ్లి వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ దశగా అడుగు వేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి పక్షాలు ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ అన్నారు. రాష్ట్రానికి బీజేపీ ఎన్ని నిధులు తెచ్చిందో చెప్పాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపీగా ఉన్న వ్యక్తి ఒక్కరోజైనా అభివృద్ధికి నిధులు అడిగారా? అని ప్రశ్నించారు. బీజేపీది అధికార దాహం తప్ప మరొకటి కాదన్నారు. ఎప్పుడూ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను విమర్శడం పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఒక ఎంపీ పసుపు బోర్డు తెస్తానని చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చి ఇప్పటి వరకు తేలేదన్నారు. ఇక ఉమ్మడి జిల్లాలో ఎన్నో రోడ్లు మంజూరవుతున్నా ఫారెస్ట్ అనుమతులు లేక ఆగిపోయాయన్నారు.

# తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం



కోటగిరి, : అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, తడిసిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. అన్నదాతలు ఆందోళన చెందవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అకాలవర్షాలు, వడగండ్లతో పంట నష్టాన్ని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తున్నారని తెలిపారు. ఆయన ఉమ్మడి కోటగిరి మండలంలోని గన్నారం, కల్లూర్, జల్లాపల్లి అబాది, జల్లాపల్లిఫారం, పొతంగల్, కోటగిరి ప్రధాన రహదారిపై రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో స్వయంగా మాట్లాడి వారి బాధలను తెలుసుకున్నారు. వర్షాలకు ధాన్యానికి మొలకలు వచ్చాయని రైతులు చూపడంతో.. ఏ మాత్రం ఆందోళన చెందవద్దని, కచ్చితంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని స్పీకర్ వారికి భరోసా ఇచ్చారు. అనంతరం కోటగిరి మార్కెట్ కమిటీ కార్యాలయంలో సభాపతి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ ఎకరాకు రూ 10 వేల చొప్పున నష్ట పరిహారం ప్రకటించారని గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు సైతం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యం ఎప్పటికప్పుడు నిల్వ చేసుకోవాలని, దీంతో రవాణా ఇబ్బందులు ఏర్పడవని తెలిపారు. అకాల వర్షాలు, వడగండ్ల వాన ఇలా ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రైతులు కూడా ముందస్తుగా పంటలను సాగు చేసుకోవాలని సభాపతి పోచారం కోరారు. గతంలో సాగు నీటి సమస్య ఉండేదని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక నీటి సమస్య పూర్తిగా పోయిందన్నారు.ప్రాజెక్టులు, చెక్‌డ్యాంలు, చెరువులు నీటితో కళకళలాడుతున్నాయని తెలిపారు. రైతులు ఇక నుంచి జూన్‌లోపు నారుమళ్లు సిద్ధం చేసుకొని జూలై మొదటి వారంలో నాట్లు పూర్తి చేసి అక్టోబర్ 15లోపు వరి కోతలు పూర్తి చేయాలన్నారు.నవంబర్ మొదటి వారంలో నారుమళ్లు సిద్ధం చేసుకొని డిసెంబర్‌లో నాట్లు పూర్తి చేస్తే మార్చి 15 వరకు కోతలు పూర్తి చేసుకుంటే అకాల వర్షాల నుంచి పంటలను కాపాడుకోవచ్చని వివరించారు.

# రెండో విడత పంపిణీకి శ్రీకారం



మహబూబాబాద్ : జిల్లాలో ఐదేళ్ల తర్వాత గొర్రెల పంపిణీకి పశు సంవర్ధకశాఖ శ్రీకారం చుట్టింది. గొర్రెల, మేకల పెంపకందారుల పోరాటం, డిమాండ్‌తో ప్రభుత్వం కదిలివచ్చింది. దీంతో జిల్లాలో రెండో విడత 12109 యూనిట్ల గొర్రెల పంపిణీ చేయనున్నారు. ఈ గొర్రెల యూని ట్లకు రూ.211 కోట్లు ఖర్చవుతుంది. అందులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రూ.158.93 కోట్లు కాగా, లబ్ధిదారుల వాటా ధనం రూ.52.97కోట్లు. జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక, వేరిఫి కేషన్‌తో అవగాహన కార్యక్రమాలు మొదలయ్యాయి. దీనికి తోడు గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘాలు నగదు బదిలీకి డిమాండ్ చేస్తున్నారు. యాదవులు ఆర్థికంగా లాభపడేందుకు గాను 2017–18లో గొర్రెల పంపిణీ కార్యక్రమం మొదలైంది. జిల్లాలో మొదటి విడతగా 11,645 యూనిట్లు పంపిణీ చేయగా ప్రస్తుతం ప్రారం భమైన రెండో విడతలో 12,109 యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి. ప్రతి గ్రామాని కి మండల పశువైద్యాధికారి వెళ్లి ఆ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో లబ్ధిదారులను వేరిఫికేషన్ చేసి వారికి వర్చువల్ అకౌంట్ నంబర్ (ఐడీ నంబర్) కేటాయిస్తా రు. ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో చనిపోయిన వారు ఉంటే వారి నామినీకి కేటా యిస్తారు. ఉద్యోగులు ఉంటే వారి పేర్లను తొలగిస్తారు. గతంలో బ్యాంకులో డీడీలు తీసి పశుసంవర్ధకశాఖకు ఇచ్చేవారు. దాని ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక జరిగేది. ఈ సారి కొత్తగా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతా నుంచి తనకు కేటాయించిన ఐడీ నంబర్‌తో నేరుగా జిల్లా కలెక్టర్ ఖాతాలోకి ఆర్టీజీఎస్ ద్వారా వాటాధనం చెల్లించాలి. అలాగే కొత్తగా లబ్ధిదారులు కుల ధ్రువీకరణ పత్రం కూడా సమర్పించాలి. కాగా, వివరాలను తెలుపకుండ గోప్యంగా ఉంచారు. ఈ జిల్లా కమిటీల్లో మండల పశు వైద్యాధికారి లేకుండానే ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. కర్నూలు, గుంటూరు, కర్ణాటక (యాదగిరి జిల్లా), మహారాష్ట్రలోని అమేద్‌నగర్‌లో జిల్లాలోని లబ్ధిదారులు గొర్రెలు కొనుగోలు చేయడానికి ఆమోదించారు. మే మొదటి వారంలో కానీ గొర్రెల యూనిట్లకు గ్రౌండ్ చేయనున్నట్లు జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులు చెబుతున్నారు.

# పవర్ స్టార్ తో శంకర్ సినిమా..అతి త్వరలోనే!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో శంకర్ భారీ సినిమా ప్లాన్ చేస్తున్నారా? అతి త్వరలోనే ఆ కాంబినేషన్ చేతులు కలపబోతుందా? పీకే-శంకర్ సైలెంట్ గా వైలెంట్ న్యూస్ చెప్పబోతున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. అవును ఇది నమ్మాల్సిన నిజం. నమ్మి తీరాల్సిన వాస్తవం. శంకర్ టాలీవుడ్ కి వచ్చింది రామ్ చరణ్ తో సినిమా చేయడానికి కాదు...పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తోనని దిల్ రాజు మాటల్ని బట్టి క్లారిటీ వచ్చేసింది. టాలీవుడ్ లో పీకే రేంజ్...ఫ్యాన్ ఫాలోయింగ్. .ఇమేజ్ ఒక్కటే శంకర్ ని ఇక్కడికి రప్పించలేదు.

అంతకు మించి ఓ వ్యక్తిగత కారణం కూడా ఉందని గుస గుస వినిపిస్తుంది. ఆ కారణం పక్కనబెడితే! శంకర్-పవన్ చేతులు కలపడానికైతే ఎంతో సమయం పట్టే అవకాశం లేదు. 2024 ఏడాది చివర్లో అధికారిక ప్రకటన వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. పీకే తో చేయాల్సిన సినిమా ప్రస్తుతం చరణ్ తో చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇది అనుకోకుండా శంకర్ విషయంలో చోటు చేసుకుంది. రాజుగారి మాటకి కట్టుబడి సీన్ లో చరణ్ ని తెచ్చారు. లేదంటే ఇప్పుడా సినిమా సెట్స్ లో పీకే ఉండాలి. ఇది అతి భారీ మార్పు. తాను రాసుకున్న కథకి మరొకర్ని హీరోని డిసైడ్ చేయడం అన్నది శంకర్ కెరీర్ లో బహుశా ఇదే తొలిసారి కావొచ్చు. ఈ సన్నివేశాన్ని శంకర్ సైతం ఎంతో సానుకూలంగానే తీసుకుని ముందుకెళ్తున్నారు. అయితే ఇదే సమయంలో పీకేతో వీలైనంత వేగంగా సినిమా చేయాలని


అంతే పట్టుదలతో ఉన్నట్లు కోలీవుడ్ వర్గాల టాక్. 'ఇండియన్ -2'..'గేమ్ ఛేంజర్' తర్వాత పీకే సినిమాపైనే సీరియస్ గా వర్క్ చేయనున్నట్లు ఇన్ సైడ్ టాక్. ఇప్పటికే శంకర్ రైటింగ్ టీమ్ పీకే కోసం పనిచేస్తుందని సమాచారం. లైన్ ఇచ్చేసి స్టోరీ డెవలెప్ చేయమని రైటర్ల బృందాన్ని ఆదేశించారుట. ఆ పని వచ్చే ఏడాది మిడ్ కల్లా పూర్తవుతుందిట. అటుపై 2024 ఎండింగ్ లో ప్రాజెక్ట్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఈ లోపు పవన్ కూడా అన్ని రకాలుగా ఫ్రీ అవుతారు. ఆయన చేతిలో ఉన్న సినిమాలు రిలీజ్ అయిపోతాయి. 2024 ఎన్నికల వేడి నుంచి కూడా బయటకు వచ్చేసారు. అదీ మ్యాటర్.

# గ్లోబల్ బ్యూటీతో ఎన్టీఆర్ రొమాన్స్



కొంత కాలంగా హిట్లు మీద హిట్లు కొడుతూ జెట్ స్పీడుతో దూసుకుపోతోన్నాడు టాలీవుడ్ బడా హీరో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్. ఈ జోష్లోనే ఇప్పుడు అతడు స్టార్ డైరెక్టర్ కొరటాల శివ డైరెక్షన్లో 'దేవర' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇలా దీన్ని ఈ సెప్టెంబర్ నాటికి పూర్తి చేసేలా ప్లాన్ చేసుకున్నారు. 'దేవర' మూవీతో పాటే జూనియర్ ఎన్టీఆర్ తన 31వ సినిమాను కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తున్నట్లు అనౌన్స్ చేశాడు. క్రేజీ కాంబోలో రాబోతున్న ఈ చిత్రాన్ని హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కించబోతున్నారు. ఈ మూవీకి సంబంధించిన రెగ్యూలర్ షూటింగ్ ఈ ఏడాదిలోనే ప్రారంభం అవుతుందని అనుకున్నా.. ఇది వచ్చే ఏడాది మొదలవుతుందట.ఫుల్ లెంగ్త్ యాక్షన్ ఎంటర్టైనర్గా రాబోతున్న ఈ చిత్రంలో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్కు జోడీగా నటించే హీరోయిన్ ఎవరు అన్న దానిపై చాలా కాలంగా ఎన్నో రకాల ప్రచారాలు జరుగుతోన్నాయి. ఈ క్రమంలోనే శ్రద్ధా కపూర్ ఆలియా భట్ మృణాల్ ఠాకూర్ శ్రీనిధి శెట్టి దీపిక పదుకొనె వంటి ఎంతో మంది హీరోయిన్ల పేర్లు కూడా తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే.ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో రాబోతున్న సినిమాలో హీరోయిన్ గురించి తాజాగా మరో న్యూస్ బయటకు వచ్చింది. దీని ప్రకారం.. ఇందులో గ్లోబల్ స్టార్గా పేరొందిన ప్రియాంక చోప్రా హీరోయిన్గా నటిస్తుందట. ఇప్పటికే ఆమెకు ప్రశాంత్ నీల్ స్టోరీని కూడా వినిపించాడని బీ టౌన్లో ప్రచారం జరుగుతోంది. ఇందులో ఎంత నిజముందో తెలియదు కానీ.. ఈ కాంబో సెట్ అయితే మాత్రం సెన్సేషన్ అవుతుందని చెప్పొచ్చు. ఇదిలా ఉండగా.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ తెరకెక్కించే ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నందమూరి తారక రామారావు ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించబోతున్నారు. దీనికి రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తారని తెలిసింది. ఇందులో ఓ బాలీవుడ్ స్టార్ హీరో కూడా భాగం అయ్యే ఛాన్స్ ఉందని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది.

# భారతీయుడు 2.. సేనాపతి ప్రతీకారం ఎవరిపై?





విశ్వనటుడు కమల్ హాసన్ కథానాయకుడిగా శంకర్ తెరకెక్కిస్తున్న భారతీయుడు 2 (ఇండియన్ 2) 2023-24 సీజన్ మోస్ట్ అవైటెడ్ చిత్రంగా విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఆరంభ కష్టాల్ని కోర్టు గొడవల్నిఅధిగమించి ప్రస్తుతం చిత్రీకరణ సాఫీగా సాగుతోంది. చివరికి ఫ్యాన్స్ కోరిక మేరకు ఈ సినిమాని గ్రాండియర్ గా తెరకెక్కించేందుకు శంకర్ వంద శాతం ఎఫర్ట్ పెడుతుండడంతో భారతీయుడు 2పై అంచనాలు పెరిగాయి. ఇక ఈ సినిమాలో కమల్ హాసన్ పాత్రను ఎలా తీర్చిదిద్దారు? అన్నదానికి తాజాగా కొన్ని లీకులు అందాయి. నిజానికి అవినీతిపరులైన అధికారులు రాజకీయ నాయకులపై ప్రతీకారం తీర్చుకునే స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా .. లంచంఇచ్చి ఉద్యోగం కొనుక్కోవాలనుకుని ఆశపడే సేనాపతి కొడుకు గా కమల్ హాసన్ 'భారతీయుడు 1'లో ద్విపాత్రాభినయం చేసారు. కానీ ఇప్పుడు భారతీయుడు సీక్వెల్ కథాంశం అందుకు పూర్తి వైవిధ్యమైనదని తాజా లీకులు చెబుతున్నాయి. ఈసారి శంకర్ పూర్తిగా సమాజంలోని ఒక బర్నింగ్ టాపిక్ ని కథాంశంగా ఎంపిక చేసుకున్నా రు. ప్రస్తుత జనరేషన్ కి కనెక్టింగ్ ఎలిమెంట్ ఇది. ఈసారి శంకర్ గురి 'రాజకీయ నాయకుల పక్షపాతం'పైకి మళ్లిందని చెబుతున్నారు. స్వార్థ పూరిత ఉత్తరాది రాజకీయ నాయకులు దక్షిణాదికి చేసిన అన్యాయాలపై ప్రతీకారం తీర్చుకునే యోధుడిగా ఈ చిత్రంలో కమల్ హాసన్ ని శంకర్ ప్రెజెంట్ చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. బడ్జెట్ల కేటాయింపు సహా అభివృద్ధి పరమైన విధానాల్లో..ఇతర విషయంలో ఉత్తరాదికి చెందిన నాయకులు సౌత్ కి ఎలాంటి అన్యాయం చేస్తున్నారన్నదానిపైనా చర్చ సాగేంతగా ఇందులో కంటెంట్ ఉండబోతోంది. అంటే సేనాపతి కత్తిపోట్లు ఉత్తరాది నాయకుల గుండెల్లోకి దిగుతాయని అంచనా వేయొచ్చు. అలాగే మొదటి భాగంలో నటించినట్టే ఈ సీక్వెల్ లోను కమల్ హాసన్ ద్విపాత్రాభినయం చేయనున్నారు. ఇందులో 25ఏళ్ల యువకుడిగా కమల్ కనిపిస్తారని తెలిసింది. వీఎఫ్ ఎక్స్ లో కమల్ ఏజ్ ని కూడా తగ్గించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయనేది గుసగుస. నేటి అవినీతి ప్రపంచంతో ముందుకు సాగే యువకుడిగా అతడి పాత్ర ఉండనుందటి. మొదటి భాగం లాగానే రెండో భాగంలోను కొడుకు తన తండ్రి అయిన సేనాపతికి వ్యతిరేకిగా ఉంటాడు. మొత్తానికి శంకర్ ఎంపిక చేసుకున్న థీమ్ అదిరిపోయింది. ఇది ఉత్తరాదిన రాజకీయ కల్లోలానికి కారణమయ్యేందుకు కూడా ఆస్కారం లేకపోలేదు. ప్రాంతీయ తత్వం స్వార్థ పూరిత రాజకీయాలు నిరంతరం దేశంలో చర్చనీయాంశాలు. ఆ రకంగా చూస్తే భారతీయుడు 2 దక్షిణాదిన బంపర్ హిట్ అవ్వడం ఖాయం. ఉత్తరాదిన ఎలాంటి ఆటంకాలు లేకుండా విడుదలై ఆడితే అక్కడా వసూళ్ల కనకవర్షం కురుస్తుంది.

# లస్ట్ స్టోరీస్-2 టీజర్ వచ్చేసింది..

ఐదేళ్ల క్రితం వచ్చిన లస్ట్ స్టోరీస్ సినిమా సృష్టించిన భీభత్సం అంతా ఇంతా కాదు. ఆంథాలజీ సినిమాగా రూపొందిన ఈ మూవీలో నాలుగు కథలుంటాయి. నాలుగు ఒకదానికొకటి సంబంధలేకుండా ప్రేమ, వ్యామోహం, శృంగారం లాంటి పలు విషయాల సమ్మేళంగా రూపొందింది. అంతకు ముందు పలు ఆంథాలజీ సినిమాలు వచ్చిన లస్ట్ స్టోరీస్ స?ష్టించిన సంచలనం మాములుది కాదు. పచ్చి బూతులు, బోల్డ్ సన్నివేశాలతో బాలీవుడ్లో కొత్త ట్రెండ్ కు నాంది పలికింది. అప్పటివరకు బోల్డ్ అంటే కాసిన్ని హద్దులు కనిపించేవి. కానీ ఈ సినిమాతో హద్దులు చెరిగిపోయాయి. కియారా అద్వానీ, విక్కీ కౌశల్, భూమి ఫడ్నేకర్, మనీషా కొయిరాల, రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా అప్పట్లో నెట్ ఫ్లి?క్స్ లో రికార్డు స్థాయి వ్యూస్ ను రాబట్టింది. ఇక ఇన్నేళ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కింది. లస్ట్ స్టోరీస్-2 పేరుతో స్ట్రీమింగ్ కాబోతున్న ఈ ఆంథాలజీ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది.ట్రైలర్ చూస్తుంటే తొలిపార్ట్ కు మించి బోల్డ్ గా ఉ ండబోతున్నట్లు తెలుస్తుంది. కారు కొనేముందు టెస్ట్ డ్రైవ్ చేసినట్లు పెళ్లికి ముందు టెస్ట్ డ్రైవ్ చేయరా అంటూ సీనియర్ నటి నీనా గుప్తా చెప్పిన డైలాగ్ చాలదు ఈ సినిమాలో ఎంత బోల్డ్ కంటెంట్ ఉందో అని. పైగా లవ్ బర్డ్స్ గా పిలిచే తమ్మనా, విజయ్ వర్మల మధ్య రొమాన్స్ కాస్త ఎక్కువ మోతాదులోనే ఉండబోతున్నట్లు టీజర్ చూస్తే తెలుస్తుంది. మృనాళ్ థాకూర్ కూడా ఈ సినిమాలో భాగం అవడంతో ఈ ఆంథాలజీ సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. టీజర్ లో పెద్దగా బోల్డ్ షాట్స్ ఏమి చూపించలేదు కానీ, తొలిపార్టులో సగం బోల్డ్ ఉన్నా ఈ సినిమా స్రీమింగ్ అయిన క్షణాల్లోనే మిలియన్ల వ్యూస్ ను రాబడుతుంది. కాజోల్ కు సంబంధించిన స్టోరీ బాగా ఉండబోతుందని తెలుస్తుంది.

# అనసూయ బికినీ ట్రీట్...





జబర్దస్త్ యాంకర్ గా కెరియర్ స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ అనసూయ. యాంకరింగ్ కి గ్లామర్ ని అద్ది టెలివిజన్ లో ఈ అమ్మడు కొత్త ట్రెండ్ సృష్టించింది. హాట్ యాంకర్ గా తనదైన శైలి లో దూసుకుపోయి స్టార్ ఇమేజ్ సొంతం చేసుకుంది. ఇక అదే స్పీడ్ లో క్షణం సినిమా తో నటి గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో విలనీ గా నటించి మెప్పించింది. తరువాత రంగస్థలం సినిమా లో అనసూయ పోషించిన రంగమ్మత్త పాత్ర ఆమె కి స్టార్ నటిగా గుర్తింపు తీసుకొచ్చింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే ఛాన్స్ లేకుండా వరుస గా అవకాశాలు సొంతం చేసుకుంటూ వస్తోంది. రంగస్థలం తర్వాత అనసూయ ఫిమేల్ సెంట్రిక్ మూవీస్ కూడా చేసింది. ఇక అల్లు అర్జున్ పాన్ ఇండియా మూవీ పుష్ప లో కూడా సునీల్ భార్యగా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించింది. ప్రస్తుతం ఈ అమ్మడు ఆకాశం అనే సినిమా తో ప్రేక్షకుల ముందుకి రావడానికి రెడీ అవుతోంది. ఆమె చేతిలో ఓ పది సినిమాల వరకు ప్రస్తుతం ఉన్నాయి. ఇదిలా ఉంటే నటి గా ఎంత బిజీ గా ఉన్నా కూడా అనసూయ ఫ్యామిలీ కి చాలా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ అమ్మడు భర్త పిల్లల తో తరుచుగా వెకేషన్స్ కి వెళ్తూ ఉంటుంది. ఫైర్ బ్రాండ్ అనే ఇమేజ్ ని సోషల్ మీడియా లో ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. వయస్సు పెరుగుతున్న కొద్ది అనసూయ అందం రెట్టింపు అవుతుందని ఆమె ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తోంది. తాజాగా ఈ బ్యూటీ ఎన్నడూ లేని విధంగా బికినీ ఫోటోలతో కుర్రాళ్ళకి చెమటలు పట్టిస్తోంది. ఫ్యామిలీ తో కలిసి వెకేషన్ కి వెళ్ళిన అనసూయ అక్కడ బికినీ లో తీరంలో ఫుల్ గా సందడి చేసింది. స్విమ్ షూట్ లో భర్తతో కలిసి జలకాలాడింది. ఇక తాజాగా మరో వీడియో ని ఇన్ స్టాగ్రామ్ లో ఆమె షేర్ చేసింది. ఈ వీడియోలో సముద్ర తీరంలో వైట్ కలర్ బికినీ వేసుకొని అనసూయ ఫుల్ జాయ్ మూడ్ లో ఎంజాయ్ చేస్తోంది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com